సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 5 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 161 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

అయోధ్య కేసు విచారణ వాయిదా



న్యూఢిల్లీ : అయోధ్యలోని రామ జన్మభూమి- బాబ్రీ మసీదు వివాదం కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసుకు సంబంధించిన వ్యాజ్యాలు శుక్రవారం చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఎస్కే కౌల్‌లతో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చాయి. అయితే ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు వినకుండానే విచారణను ధర్మాసనం జనవరి 10కి వాయిదా వేసింది. శుక్రవారం ఈ కేసు విచారణ కనీసం 30 సెకన్లు కూడా సాగకపోవడం గమనార్హం. అయోధ్య కేసు విచారణ ప్రారంభం కాగానే.. 'ఈ కేసులో విచారణకు తేదీల ఖరారుపై జనవరి 10న తగిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేస్తుంది' అని చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ఇరు పక్షాల తరఫున విచారణకు హాజరైన సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే, రాజీవ్ ధవన్‌ల నుంచి ఎలాంటి వాదనలు వినకుండానే కోర్టు విచారణను వాయిదా వేసింది.

నారాయణలో ఇంటర్నెల్ కలెక్షన్స్



టెన్త్ కాకముందే
ఇంటర్‌కు ఫీజు కట్టాలట..!
ఇంటికి వెళ్ల మరీ వసూళ్లు
ఒక్కొక్కరి నుంచి రూ.3,500 అడ్వాన్స్‌లు
ఇంటర్నెల్ మార్కులు పేరిట బెదిరింపులు
పేరెంట్స్‌లో ఆందోళన
యాజమాన్యంపై ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆలు లేదు... సూలు లేదు.. కొడుకుపేరు సోమలింగం అన్నట్టు వుంది "నారాయణ" వ్యవహారం.తమ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులు రానున్న విద్యా సంవత్సరంలో ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్ ఫీజు కట్టాలంటూ హుకుం జారీ చేయడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తోంది.పదోతరగతి పబ్లిక్ పరీక్షల కు ఇంకా మరి కొన్ని నెలలు వ్యవధి వుంది. పరీక్షలు రాసిన విద్యార్థి పాస్ అవుతాడో, లేదో కూడా ఎవరికీ తెలియదు. ఒక వేళ పాస్ అయితే ఏ గ్రూపులో చేరాలో కూడా ఇంతవరకు డిసైడ్ కానివారే అధికం. ఇలాంటి పరిస్థితుల్లో " ముందస్తు ఎన్నికలు" తరహాలో నారాయణ "ముందస్తు ఇంటర్ అడ్మిషన్‌లకు" తెరతీయడం చర్చనీయాంశం అయింది. ఇంటర్‌లో చేరేందుకు ఇప్పటి నుంచే అడ్వాన్స్ కేష్ కౌంటర్ ప్రారంభించేసింది.తమ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులు తమ కళాశాలలోనే ఇంటర్‌లో చేరేందుకు విధిగా ఫీజులు చెల్లించాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ మేరకు ఒక్కో విద్యార్థి నుండి బలవంతంగానే రూ.3,500 చొప్పున వసూళ్లు చేస్తూ మరో సారి తన ఫీ"జులుం"ను ప్రదర్శించడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా "నారాయణ" విద్యా సంస్థలు పీకల్లోతు ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, కళాశాలల నిర్వహణ ఇతరత్ర లోపాలతో సాక్షాత్తూ ప్రభుత్వం సైతం ఫెనాల్టీ వేసినా ఏమాత్రం యాజమాన్యం తీరు మారలేదు. విద్యార్థులు, తల్లిదండ్రులు నుంచి ఫీజులు ద్వారా పెద్ద మొత్తాలను వసూళ్లు చేయడం రుచిమరిగిన నారాయణ విద్యా సంస్థలు ఏదో ఒక నెపంతో ముందస్తుంగా సొమ్ములు చేసుకొని తమ వ్యాపారాభివృద్ధే లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే టెన్త్ అడ్మిషన్‌లు, డొనేషన్‌లు, ఇతరత్ర కారణాలు ఎరచూపుతూ ఫీజులు మీద ఫీజులు వసూళ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. నారాయణ విద్యా సంస్థల నిర్వాకానికి ఇప్పటికే చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు టెన్త్‌పూర్తవుతుందా ? ఈ విద్యా సంస్థ దోపిడీ నుంచి ఎప్పుడు బయట పడతామా? అని ఒక వైపు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ విషయాన్ని ముందుగా నారాయణ విద్యా సంస్థల నిర్వాహకులు కనిబెట్టారో ఏమో గాని, అప్పుడే ఇంటర్ అడ్మిషన్ల పల్లవి అందుకున్నారు. తమ వద్ద టెన్త్ చదువుతున్న విద్యార్థి, పాస్ అయ్యాక తమ చేయిదాటిపోకుండా వారిని తమ

మిగతా 2లో

జగన్‌పై హత్యాయత్నం కేసు ఎన్ఐఏ చేతికి

ఏపీ హైకోర్టు ఆదేశం... బాబుకి తొలి షాక్



(ప్రత్యేక ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీ షాక్ తగిలింది. ఏపీలో ప్రధాన పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును విచారణకు ఎన్ఐఏకు అప్పగిస్తూ శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసుపై శుక్రవారం ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఎన్ఐఏ యాక్ట్ ప్రకారం కేసును ఎన్ఐఏకి బదిలీ చేయాలని వైఎస్ జగన్ తరపు న్యాయవాది గత విచారణలో కోర్టును కోరారు. కేసు దర్యాప్తు ఆలస్యమైతే సాక్ష్యాధారాలు తారుమారు అయ్యే అవకాశం ఉందని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసును ఎన్ఐఏకి అప్పగించడంపై కేంద్ర, రాష్ట్రాలను హైకోర్టు గతంలోనే అడిగి తెలుసుకుంది. ఈ కేసును ఎన్ఐఏకి అప్పగించడంపై కేంద్రం నిర్ణయం తీసుకోకపోతే, తామే తీసుకుంటామని హైకోర్టు తేల్చిచెప్పడంతో కేంద్రం దిగొచ్చి ఎన్ఐఏ విచారణకు అంగీకరించింది. పిటిషనర్ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కేసును ఎన్ఐఏకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది అతి కీలకమైన కేసుగా దీనిని పరిగణించడమే కాకుండా, జగన్ తరఫున పిటిషనర్లు కోరినట్లుగా జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించడం నిజంగా ఏపీ ప్రభుత్వానికి దెబ్బ లాంటిదే. అసలు జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో ఆయన్ని కనీసం ఫోన్‌లో సైతం పరామర్శించకుండా ఈ కేసును నీరుకార్చేందుకు చంద్రబాబు సర్కార్ చేయని ప్రయత్నం లేదు. ఇక, జగన్ తనంతట తానే హత్యాయత్నం చేయించుకుని సానుభూతిని పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని కూడా చంద్రబాబుతో సహా, టీడీపీ మంత్రులంతా ఘాటైన ఆరోపణలు చేస్తూ వచ్చారు. గత సంవత్సరం అక్టోబర్ 26న విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటన జాతీయవ్యాప్తంగా సంచలనం రేకెత్తించినా చంద్రబాబు సర్కార్ మాత్రం ఏం కాలేదన్నట్లుగానే వ్యవహరిస్తూ వచ్చింది. సంఘటన జరిగిన గంట వ్యవధిలోనే బాధ్యత కలిగిన డీజీపీ ఇది జగన్ అభిమాని చేసిన చిన్న దాడిఅంటూ కేసును బలహీనపరచేందుకు మొదటి రాయి వేశారు. మరి, అంతలా పగపట్టినట్లుగా ఈ కేసు విషయంలో ప్రభుత్వం యత్నించడమే కాదు, తాము చెప్పిందే నిజమన్నట్లుగా దర్యాప్తును సైతం అదే విధంగా అపహాస్యం చేస్తూ వచ్చింది. దీని కోసం ప్రత్యేకంగా నియమించిన సిట్ సైతం ప్రభుత్వ పెద్దల చిలకపలుకులే పలుకుతూ ఈ కేసును ముందుకు తీసుకుపోకుండా చూస్తూ వచ్చింది. ఇక, రెండు రోజుల్లో హైకోర్టు తీర్పు వస్తుందనగా హడావుడిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా విలేకరుల సమావేశం నిర్వహించి మరీ ఈ కేసును ప్రచారం కోసమే నిందితుడు శ్రీనివాస్ జగన్‌పై దాడి

మిగతా 2లో

మీలో ఉందా ఆ దమ్ము

శ్వేతపత్రాలపై చర్చకు సిద్ధమని ప్రభుత్వానికి ఉండవల్లి సవాల్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర రాజకీయాలలో విలక్షణ నేతగా, ముక్కు సూటిగా ఉన్నది ఉన్నట్లుగా చెప్పే నాయకునిగా మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్‌కు పేరుంది. ఆయన రెండు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఆయన సొంతం. ఏ విషయంపైనైనా అనర్గళంగా మాట్లాడడమే కాదు, లాజిక్‌తో తన వాదనను ఒప్పించే నేర్పు ఉండవల్లి ప్రత్యేకత. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం (వీజెఎఫ్) శుక్రవారం ఉండవల్లితో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఏపీ రాజకీయాలతో పాటు, దేశ రాజకీయాలు, టీడీపీ, వైసీపీ విజయావకాశాలు, ఏపీలో అమలవుతున్న పథకాలపై తన అభిప్రాయాలు వంటి వాటిపై ఉండవల్లి మనసు విప్పి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వ పరిపాలన, అబివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రాలలో తప్పులున్నాయని తనకి అనుమానంగా వుందని, ఈవిషయమై బహిరంగ చర్చకుసిద్ధమని ఉండవల్లి అరుణ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. శ్వేత పత్రాలలో నిజాలు చెప్పకపోయిన పర్వాలేదుకాని, అబద్దాలు చెప్పకూడదని కనీసం విజ్ఞత లేకుండా శ్వేతపత్రం సాక్షిగా చంద్రబాబు అబద్దాలాడుతున్నారని ఆరోపించారు. ఈవిషయమై రిటైర్డ్ ఐఎఎస్ అజయ్ కల్లాం వంటి మేధావులతో కలసి చర్చించడానికి ప్రభుత్వం తరుపున ఐఏఎస్ అధికారులను పంపించినా అభ్యంతరంలేదని అన్నారు. పోలవరానికి మేనెలలో నీళ్ళు ఇవ్వలేరని ఈసమయంలో గోదావరినదిలో నీరువుండదని ఉండవల్లి లాజిక్ పాయింట్‌ను తెరపైకి తెచ్చారు. జనాలకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చూపించడం కోసం బస్సులువేసి తీసుకెళ్ళడం దేనికని ఆయన ప్రశ్నించారు. స్పిల్‌వే, డ్యాం ఇవేమిలేకుండా నీరిస్తామంటే స్లాబ్‌నిర్మాణం జరగకుండా గృహప్రవేశానికి ఆహ్వానించినట్లేనని ఎద్దేవాచేశారు. పదిసంవత్సరాలు ఉమ్మడిరాజధానిగా హైదరాబాదులో వుండమని రాజ్యాంగ ప్రకారం అధికారం ఉందని చట్టంలో వుంటే, ఇక్కడ తాత్కాలిక నిర్మాణాలతో రాజదానిలో పెద్ద ఎత్తున ధనవ్యయం చేయడం దారుణమన్నారు. విశాఖలో జరిగిన పారిశ్రామిక సదస్సులద్వారా 18లక్షలకోట్ల రూపాయిలు పెట్టుబడులు

మిగతా 2లో

ఎల్ఈడీ లైట్లు... జీపీఎస్ సౌకర్యం

గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి కొత్త హంగులు

ఉత్కృష్ట ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు

హైదరాబాద్ : విశాఖ గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం ఇకపై ప్రయాణికులకు గొప్ప అనుభూతిని మిగల్చనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎందుకంటే గోదావరి ఎక్స్‌ప్రెస్ బోగీల్లో ఇకపై ఎల్ఈడీ లైట్లు, జీపీఎస్ సౌకర్యాలతో పాటు అదనపు హంగులు జతచేరనున్నాయి. పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారతీయ రైల్వే చేపట్టిన ఉత్కృష్ట ప్రాజెక్టులో భాగంగా వివిధ రైళ్లలో వినూత్నమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. దీనిలో భాగంగానే గోదావరి ఎక్స్‌ప్రెస్‌లోని 24 బోగీలను అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది ప్రారంభించినట్లు సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ అమిత్ వర్ధన్ సర్క్యులర్ విడుదల చేశారు. ఉత్కృష్ట ప్రాజెక్టులో భాగంగా 2018-19 సంవత్సరంలో మొత్తం మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని 640 బోగీలను వివిధ హంగులతో పునరుద్ధరించనున్నారు. తొలి విడతలో భాగంగా 140 బోగీలను.. రెండవ విడతలో మిగిలిన 500 బోగీలను

మిగతా 2లో

తూచ్.. మళ్ళీ మొదట్నించే ?

జగన్ ఆస్తుల కేసులో కొత్త ట్విస్ట్



హైదరాబాద్ : వైసీపీ అధినేత అధినేత జగన్ ఆస్తుల కేసు విచారణ పురోగతిపై ఇపుడు ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. ఈ కేసు మళ్ళీ మొదటికి వచ్చే అవ్కాశం ఉందని కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. అదిపుడు నిజం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ ఎన్నికల్లో ప్రధాన పార్టీ వైసీపీ అధినేతగా ఉన్న జగన్ కి సంబంధించిన ఈ కేసు విషయం ఎపుడు సంచలనంగా ఉంది.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు విచారణ ఈ నెల 25కు వాయిదా పడింది. సీబీఐ కోర్టు న్యాయమూర్తి వెంకటరమణ ఏపీకి బదిలీ కావడంతో కొత్త జడ్జీ వచ్చే వరకు దీనిపై విచారణ నిలిచిపోనుంది. జడ్జి వెంకటరమణ రెండేళ్ల పాటు మూడు ఛార్జిషీట్లపై సుమారు 100 గంటలపాటు వాద, ప్రతివాదనలు విన్నారు. ఉమ్మడి హైకోర్టు విభజనతో వెంకటరమణ ఏపీకి బదిలీ అయ్యారు. దీంతో కొత్త జడ్జీ వచ్చాక విచారణ మళ్ళీ మొదటికి వచ్చే అవకాశం లేకపోలేదని సీనియర్ న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జనవరి ఏడు నుంచి సంక్రాంతి సెలవులు కావడంతో.. సెలవుల అనంతరం

మిగతా 2లో

రైతు సేవకుల 7లో కంట్లో సహకారం



వీఎంఆర్‌డిఏ షాపులతో గంటా దుకాణం

తన అనుచరులకు కేటాయించాలని వత్తిడి

అడ్డుకున్న స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్ వెనుక వీఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన 32 షాపుల్లో తన అనుచరులకు అయిదు షాపులు కేటాయించాలని రాష్ట్రమానవ వనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులకు హుకుం జారీచేశారు. ఈప్రాంతం దక్షిణ నియోజక వర్గం

మిగతా 2లో

వీఎంఆర్‌డిఏ షాపులలో గంటా దుకాణం

(మొదటిపేజీ తరువాయి)

కావడంతో స్థానిక ఎంఎల్ఏ వాసుపల్లి గణేష్‌కుమార్ ససేమిరా అనడంతో మంత్రి గంటా గుర్రుగా వున్నారు. తన ఆదేశాలకే ధిక్కారమా అంటూ దక్షిణ నియోజకవర్గంపై తమ ప్రతాపం చూపేందుకు సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఆ నియోజకవర్గంకు చెందిన పలువురు లబ్ధిదారులకు గంటా సొంత నియోజకవర్గమైన భీమిలి ప్రాంతంలో మంజూరైన గృహాలను రద్దుచేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించడం గమనార్హం. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాల్లో కూడా వ్యక్తిగత ప్రయోజనాలకోసం నేతలు ఇలా చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

వివరాల్లోకి వెళితే.. వీఎంఆర్‌డీఏ ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలో నిర్మించిన ఈ షాపుల్లో తన అనుచరగణానికి అయిదు షాపులు కేటాయించకపోతే బహిరంగ వేలం ద్వారానే షాపులు కేటాయించాలని మంత్రి పట్టుబడుతున్నట్లు సమాచారం. ఎంతో కాలంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి కేటాయించి, మిగిలిన షాపులను టీడీపీ పార్టీకి సేవలు చేస్తున్న తన నియోజకవర్గ కార్యకర్తలకు కేటాయించుకోవాలన్న స్థానిక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్ భావించారు. అయితే అందుకు విరుద్ధంగా మంత్రి గంటా తన అధికారిక దూత ద్వారా తమకు అయిదుషాపులు కావాలని కబురుపంపినా, వాసుపల్లి గణేష్‌కుమార్ ససేమరా అనడంతో మంత్రివర్యులకు ఆగ్రహం తెప్పించిందట. దీంతో ఆఘమేఘాలపై తన పవర్ ఉపయోగించారు. ప్రతీకార చర్యలకు దిగినట్టు తెలుస్తోంది. ఇందులోభాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహనిర్మాణ పథకంలో భాగంగా దక్షిణ నియోజకవర్గానికి 650 గృహాలు కేటాయించారు. దక్షిణ నియోజకవర్గంలో నివాస యోగ్యానికి సరిపడే ప్రభుత్వస్థలాలు లేకపోవడంతో భీమిలి నియోజకవర్గంలో కొమ్మాది, పరదేశిపాలెం తదితర ప్రాంతాల్లో సర్వేనెంబర్లు 413,119,83,21 లలో వివిధ ప్రదేశాల్లో గృహనిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిలో 442 గృహాలు నిర్మాణాలు జరిగిపోయాయి. 192 గృహలు మౌలిక సదుపాయాల నిర్మాణాల్లో వున్నాయి. అయితే దక్షిణ నియోజకవర్గంకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ఆయా గృహాలను రద్దు చేయాలని గంటా అధికారులపై వత్తిడి తెచ్చినట్టు సమాచారం. దీంతో అధికారులు సైతం ఏమీ చేయలేని పరిస్థితులు దాపురించాయి.అంతవరకు తమకు ఇళ్లు మంజూరు అవుతుందన్న భావించిన దక్షిణ నియోజకవర్గంకు చెందిన పేద ప్రజలకు ఈ సమాచారం ఆందోళన కలిగించింది. వెంటనే స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను సంప్రదించగా, ఆయన పలుమార్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, హౌసింగ్ పీడీ జీవీ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళినా లబ్ధిదారులకు న్యాయం జరగడంలేదు. మంత్రి గంటా ఆదేశానుసారమే దక్షిణనియోజకవర్గంలో గృహ లబ్ధిదారులకు చుక్కెదురు అయిందన్న ప్రచారం జరుగుతోంది. మంత్రి గంటా చర్యలు పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నుండి కేబినెట్ మంత్రిగా వ్యవహరిస్తున్న గంటా ప్రజలందరికీ సమానదృష్టితో చూడాలని, తన పంతం నెరవేరలేదని ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్లను పేదలకు అందనీయకుండా చేయడం సరి కాదని పలువురు అంటున్నారు.అందరికీ న్యాయంచేయాల్సిన మంత్రివర్యులే ఇలా చేస్తే ఇక తమకు దిక్కెవరని పలువురు వాపోతున్నారు. అధికారులు ఈ విషయంలో తగున్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.ఇలాంటి చర్యలు ప్రభుత్వానికి అప్రతిష్టపాలు చేస్తాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు విరుద్ధమని ఆ నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

ఎన్ఐఏ చేతికి

(మొదటిపేజీ తరువాయి)

చేశారంటూ పాత పాటనే వల్లించారు. ఈ కేసులో అంతకంటే మరేమీ లేదన్నట్లుగా ముక్తాయింపుఇచ్చారు. ఇంత జరిగినా కూడా హైకోర్టు ఇపుడు దీన్ని జాతీయ దర్యాప్తు సంస్థ అప్పగించడంతో చంద్రబాబు సర్కార్‌కు ఇరకాటం తప్పేట్లు లేదు. ఇపుడు మళ్లీ మొదటి నుంచి ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ కూలంకషంగా విచారణ జరపనుంది. దాంతో, వైఎస్ జగన్ తో పాటు, వైసీపీ నేతలు ఆరోపిస్తున్నట్లుగా విమానాశ్రయంలో నిందితుడు శ్రీనివాస్ ఎలా ప్రవేశించారు, అతనికి సహకరించిన వారెవరు, అక్కడ టీడీపీ నాయకుడు రెస్టారెంట్‌లో ఎలా ఉద్యోగం సంపాదించారు దానితో పాటు, ఈ హత్యాయత్నం వ్యూహం వెనక అసలు సూత్రధారి, పాత్రధారి ఎవరన్నది వెల్లడికావచ్చునని అంటున్నారు.

జరిగింది ఇది

విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో వీవీఐపీ లాంజ్‌లో అక్టోబర్ 25న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పక్కనే ఉన్న ఫ్యూజన్‌ఫుడ్స్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరావు కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. రక్షణశాఖకు చెందిన తూర్పు నావికాదళం పర్యవేక్షణలో ఉన్న ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన ఈ దారుణ ఘటన వెనుక భారీ కుట్ర దాగి ఉందనీ ఒక్క రాష్ట్ర ప్రభుత్వం మినహా కేంద్రం మొదలు అన్ని రాజకీయ పక్షాలూ అనుమానిస్తూ వచ్చాయి. ఎయిర్‌పోర్ట్ భద్రతను పర్యవేక్షిస్తున్న కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం (సీఐఎస్‌ఎఫ్) ఉన్నతాధికారులు కూడా ప్రాథమిక విచారణలో ఇదే నిర్ధారణకు వచ్చారు. అయితే ఘటన జరిగిన మరుక్షణం నుంచే కేసును నిర్వీర్యం చేసేందుకు, పక్కదారి పట్టించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆరాటపడుతూ వచ్చింది. ఆ క్రమంలోనే సీఎం చంద్రబాబు మొదలు, డీజీపీ ఠాకూర్, మంత్రులు, టీడీపీ నేతలు తలోరకంగా మాట్లాడారు.

వైఎస్ జగన్‌పై సానుభూతి కోసమే శ్రీనివాసరావు దాడి చేశాడని ఏకపక్షంగా ప్రకటనలు చేశారు. ఏదో ప్లాన్‌పాటి ఘటనగా చిత్రీకరించేందుకు యత్నించారు. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థతో నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ న్యాయస్థానాన్ని కోరింది. హైకోర్టు ఆదేశాలతో కేంద్రం డిసెంబర్ 31న ఈకేసును ఎన్ఐఏకి బదిలీచేసింది. హోం శాఖ ఆదేశాలతో హైదరాబాద్ ఎన్ఐఏ విభాగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రధాన విచారణ అధికారిగా మహ్మద్ సాజిద్ ఖాన్‌ను నియమించారు. విశాఖ ఎయిర్‌పోర్టులో వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు బదలాయించినట్టు ఏపీ హైకోర్టుకు కేంద్రం తెలిపింది.

మీలో ఉందా ఆ దమ్ము

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి వచ్చేస్తున్నాయని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు వాటిని ఇప్పటివరకూ ఎందుకు తీసుకురాలేకపోతు న్నారని ప్రశ్నించారు. కేవలం ఇప్పటికి ఒకలక్షా నలబైఐదువేల కోట్లు పెట్టుబడులు మాత్రమే వచ్చాయని, అనేక నిర్మాణాలు జరిగిపోయాయని అసెంబ్లీలో స్వయంగా చంద్రబాబే చెప్పారని ఉండవల్లి పేర్కొన్నారు. తానే ప్రత్య క్షంగా సందర్శించినా ఎలాంటి పరిశ్రమలు నిర్మాణం జరగలేదని, ప్రజల్ని మభ్యపెడుతు న్నారన్నారు. పోలవరం,రాజదాని నిర్మాణం, ఆదరణ పథకం, మధ్యాహ్న భోజనపథకం, అన్నాక్యాంటీన్లు, పంచా యితీ కార్యధర్శిలకు ఇచ్చినసెల్‌ఫోన్లు కుంభకోణం, గ్రామాల్లో వేసిన ఎల్‌ఈడీ బల్బులు తదితర అన్ని పథకాల్లోనూ అక్రమాలు నిరూపి స్తామని చర్చక రావాలని ఉండవల్లి సవాల్‌విసిరారు. మరల 2019 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జన్మభూమికమిటీలను తీసేసి ఎంఎ ల్ఏ కమిటీలు వేసి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్తులన్నీ స్థానిక ఎంఎల్‌ఏలకు అప్పగించేస్తాడన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడంలో టీడీపీ విఫలమైతే, ఇప్పుడు వైసీపీ విఫలమైందన్నారు. వైసీపీ అసెంబ్లీకి వెళ్ళకపోవడం వలన అధికార పార్టీ నాయకులు దోచుకుతినడానికి అసెంబ్లీ వేదికైందన్నారు.

ప్రస్తుత జగన్‌మోహనరెడ్డి పాధయాత్ర చూస్తుంటే జగన్‌కి సిఎం అయ్యే అవకాశం వుందని, అయితే చంద్రబాబు పొలిటికల్ ఫైటర్ అని అం తతేలిగ్గా అధికారాన్ని వదులుకో డన్నారు. పార్లమెంటులో టెక్నికల్‌గా విభజన జరగలేదని, ఈవిషయమై తాను సుప్రీంకోర్టులో పిల్ వేశానని ఇప్పటివరకూ కేంద్రం కౌంటరు వేయలే దన్నారు. రాఫెల్ ఒప్పందము కాదని బీజేపీ కుంభకోణమన్నారు. యూపిఏ ప్రభుత్వ ధరలకి, ఎన్‌డిఏ ఒప్పందం చేసుకున్న ధరలకు చాలా వ్యత్యాసం వుందన్నారు. ప్రస్తుత రాజకీయం లో విలువలు లేవని కేవలం వ్యాపారమై పోయిందన్నారు. మీట్‌ది ప్రెస్‌కార్యక్రమంలో వీజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనిబాబు, కార్యధర్శి సోడిశెట్టి దుర్గారావు, సభ్యులు దాడిరవికు మార్,పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తూచ్.. మళ్ళీ మొదట్నించే ?

(మొదటిపేజీ తరువాయి)

వాదనలు ప్రారంభం కానున్నాయి. ఇదిలా ఉండగా, ఓ విధంగా జగన్ కేసు నత్త నడకగానే సాగుతోది. ఇది ఓ కొలిక్కి వస్తే బాగుడునని వైసీపీ నాయకులు అనుకుంటున్నారు. ఎందువల్లనంటే చాల వరకూ ఈ కేసులో వాదనలు బలహీనంగా ఉండడం, ఆధారా లు కూడా లేకపోవడం వల్ల ఈ కేసు నిలబడదని మొదటి నుంచి న్యాయ నిపుణులు అంటూనే ఉన్నారు. దాంతో ఎంత వీలైతే అంత తొందరగా ఈ కేసులో తీర్పు వస్తే జగన్ కి క్లీన్ చిట్ లభిస్తుందని వైసీపీ నేతలు ఆశాభావంగా ఉన్నారు. ఇపుడు ఈ కేఅసు మళ్ళీ మొదటికి వస్తే మరెన్ని ఏళ్ళు కోర్టుల చుట్టూ తిరగాలన్న ఆవేదన కూడా వైసీపీ నాయకుల్లో ఉంది. ఇక ఈ కేసు అంతా అనుకుంటున్నట్లుగా మళ్ళీ మొదటికి వస్తే మాత్రం టీడెపీకి ఆయుధంగా మారుతుందని అంటున్నారు. తాము చెప్పినట్లుగా ఈ కేసుని మరింత వెనక్కు తీస్కుకెళ్ళడానికే హై కోర్టు విభజన కీలక సమయంలో చేశారని చంద్రబాబు చేసిన ఆరోపణలు నిజమని గట్టిగా ప్రచారం చేసుకుంటారు. మరి దీన్ని వైసీపీ ఎలా తప్పించుకుంటుందో, ఎలాంటి కౌంటర్లు ఇస్తుందో చూడాలి.

ఇంటర్నెల్ కలెక్షన్స్

(మొదటిపేజీ తరువాయి)

గుప్పెట్లో పెట్టుకునేందుకు వీలుగా ఇప్పటి నుంచే ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్ ఫీజులు కలెక్ట్ చేసేందుకు ద్వారం తెరిచారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది. సరిగ్గా టెన్త్ పబ్లిక్ పరీక్షలు దగ్గరవుతున్న సమయంలోనే పేరెంట్స్‌ను, విద్యార్థులను ఇరుకునపెట్టే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.తమ మాట వినని వారిని ముప్పుతిప్పలు పెట్టేందుకు కూడా సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. ఇందేంటని ఎవరైనా తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీస్తే " ఇంటర్నల్ మార్క్స్"పేరిట వారిని బెదిరిస్తున్నట్టు తెలియవచ్చింది. ఇదిలావుండగా ఫీజులు వసూళ్లు చేసే క్రమం కూడా దౌర్జన్యంగానేనని తెలుస్తోంది. ముందుగా విద్యార్థులకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, పాఠశాల బోధనేతర సిబ్బంది, ఆ తరువాత హెడ్ మాస్టర్, కో ఆర్డినేటర్‌లు, ఆఖరికి డీన్ కూడా రంగంలోకి దిగి ఇంటర్ అడ్మిషన్ ఫీజులు కట్టాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు.అంతటితో ఆగని నారాయణ విద్యా సంస్థల ప్రతినిధులు ఆఖరికి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ముక్కుపిండి మరీ ఫీజులు వసూళ్లు చేస్తున్నట్టు సమాచారం.దీంతో ఫీజులు మోత పేరెంట్స్‌కు భారంగా మారింది. ఒక వైపు పరీక్ష ఫీజులు, మెటీరియల్ ఇతరత్రాలు కోసం ఇటీవల పెద్ద ఎత్తున ఖర్చుచేసిన తల్లిదండ్రులు ఇక పబ్లిక్‌పరీక్షలే తరువాయి,ఇక ఫీజులు బెడద వుండదని ఊపిరిపీల్చుకుంటున్న సమయంలో మళ్లీ వారిని గందరగోళం, ఆందోళనలోకి నెట్టేలా నారాయణ విద్యాసంస్థలు వ్యవహరించడం గమనార్హం. సాధారణంగా టెన్త్ తరువాత ఆయా విద్యార్థులు ఇంటర్‌లో ఏ గ్రూప్‌లో చేరాలో ఆలోచించుకుంటారు. తల్లిదండ్రుల అభిరుచులు మేరకు కొందరు, విద్యార్థుల ఇష్టానుకు మరి కొందరు విద్యా సంవత్సరం ఆరంభంలో ఇంటర్ అడ్మిషన్‌పొందుతారు.కొందరు టెన్త్‌లో సాధించిన మార్కులు, వారికి ఏ సబ్జెక్ట్‌లో పట్టు వుందో ఆలోచించుకొని, పలువురు సూచనలుమేరకు ఇంటర్‌లో ఏ గ్రూప్ అనేది డిసైడ్ అవుతారు.ఈ నేపథ్యంలో అందరి దృష్టి టెన్త్ పరీక్షలపై వుండే తప్పా, ఇంటర్ ప్రస్తావనే లేదు. అయితే ఫీజులు వసూళ్లే ప్రధాన ధ్యేయంగా వ్యవహరిస్తున్న "నారాయణ"విద్యాసంస్థలు పరీక్షలకు హాజరౌతున్న టెన్త్ విద్యార్థుల విద్యాప్రమాణాలను గురించి ఆలోచించడం మానేసి విద్యార్థుల నుండి ఇంటర్ ప్రవేశం పేరిటఇప్పటి నుండే వసూళ్లు పర్వానికి శ్రీకారం చుట్టడం విశేషం.

శ్రీకాకుళం జిల్లాలో మరీదారుణం..

వెనుకబడిన ప్రాంతమైన శ్రీకాకుళం జిల్లాలో నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మరీ ఆడుకుంటోంది. ఈ జిల్లాలో చాలా మంది నిర్లక్ష్యరాస్యులైనప్పటికీ, తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని భావించి శ్రీకాకుళం జిల్లాలోని నారాయణ విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చారు. అయితే ఇప్పటికే ఫీజులు నెపంతో చాలా వరకు లాగేశారు. ఇప్పుడు మరోసారి ఇంటర్ అడ్మిషన్‌లు తెరపైకి తెచ్చి ఇంటింటికి వెళ్లి వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టడంతో తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికే చాలా రూపాల్లో అప్పులుచేసి మరీ ఫీజులు, డొనేషన్‌లు ఇతరత్రాలు చెల్లించామని, ఇప్పుడు ఉన్నపాళంగా మరో రూ.3,500 చెల్లించాలని, తమ కళాశాలల్లోనే విద్యార్థిని ఇంటర్ చదివించాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల వారు ఆందోళన చెందుతున్నారు.తమ పిల్లల విద్యా ప్రమాణాలు అక్కడ ఎలా వున్నాయో కూడా తమకు తెలియదని, పబ్లిక్ పరీక్షల్లో ఏపాటి మార్కులు సాధిస్తారో కూడా తెలియదని, ఇలాంటి సందర్భంలో ముందస్తుంగా ఇంటర్‌లో చేరేందుకు ఫీజులు కట్టమని అనడం ఎంతవరకు సబబు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే కాదు.రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

ఫిర్యాదు చేసేందుకు సిద్ధమౌతున్న తల్లిదండ్రులు

ఎక్కడా లేని విధంగా నారాయణ విద్యా సంస్థల గొంతెమ్మ కోర్కెలకు విసిగిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు నారాయణ విద్యా సంస్థల యాజమాన్యంతో అమీతుమీ తేల్చుకునేందుకు సన్నద్ధమౌతున్నారు. అడిగిన ప్రతీ సారి ఫీజులు చెల్లిస్తున్నా, యాజమాన్యం ఆశ మాత్రం తీరడం లేదని,సమయం సందర్భం లేకుండా ఫీజులు వడ్డన చేస్తే తాము చెల్లించాలా ? అంటూ ప్రశ్నిస్తున్నారు. కొందరు ఫీజులు కట్టేందుకు సమయం ఇవ్వాలన్నా ఇవ్వడం లేదని,బలవంతపు వసూళ్లుచేస్తూ తల్లిదండ్రులను భయభ్రాంతులకు చేయడం సరికాదంటున్నారు. ఈమేరకు యాజమాన్యం నిరంకుశ వైఖరిపై విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సమాయుత్తం అవుతున్నారు.

జీపీఎస్ సౌకర్యం

(మొదటిపేజీ తరువాయి)

సుందరంగా తీర్చిదిద్దనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రతి బోగీకి రూ. 60 లక్షలు కేటాయించారు. ఈ ఏడాది మార్చిలోగా ప్రాజెక్టును పూర్తిచేయాల్సి ఉంది.

ఉత్కృష్ట ప్రాజెక్టులో భాగంగా అమర్చనున్న కొత్త సొగసులు..

కలర్ స్కీంలో భాగంగా రొటీన్ ఎరుపు, పసుపు రంగుల్లో కాకుండా అందమైన పోలీయురిథేన్ (పీయూ) పెయింటింగ్‌లో రైలు బోగీలు ప్రయాణికులను ఆకట్టుకోనున్నాయి.

బోగీల్లో జీపీఎస్ సదుపాయంతో ఎల్‌ఈడీ ఇండికేషన్ బోర్డులు, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ అందుబాటులో ఉంటాయి.

అన్ని బోగీల్లో ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తారు.

టాయిలెట్లు, డోర్లు, బెర్త్‌ల మధ్యన, బోగీల లోపల అంతా అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతారు.

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను ఆర్పే సాధనాలు అన్ని చోట్లా అందుబాటులో ఉంటాయి. అలాగే రైళ్లలోని వాష్‌బేసిన్‌లన్నీ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసినవి అమరుస్తారు.

తడిని పీల్చేలా, పొడిగా, పరిశుభ్రంగా ఉండేందుకు టాయిలెట్స్‌లో సైతం పాలిమెరైజ్డ్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేస్తారు.

బెర్త్‌లు సైతం మరింత సౌకర్యవంతంగా తయారు చేస్తున్నారు.

ఢిల్లీలో లాఠీఛార్జి హేయమైన చర్య



చేతిలో మట్టి కుండతో నిరసన తెలుపుతున్న సీపీఐ నేతలు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

పోలీసులను పురిగొల్పి అతి కిరాతకంగా లాఠీఛార్జీ చేయించడం హేయమైన చర్య గా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జె వి సత్యనా రాయణ మూర్తి దుయ్యబట్టారు. రానున్న ఎన్నిక లలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బీజేపీ కి ప్రధానమంత్రికి తగిన బుద్ధి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఆంధ్ర ప్రదే శ్‌కు ప్రత్యేక హెూదా విభజన చట్టం లోని హామీలు అమలు, వెనుక బడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక పేకేజీ అమలు చేస్తామని, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి తీరా అధి కారంలోకి వచ్చిన తరువాత హామీలు అమలు చెయ్యమని అనేక రూపాలలో ఆందోళనలు నిర్వహించినా ఏమాత్రం పట్టిచుకోకపోగా, ఆఖరి శీతా కాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యం లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతి యు తంగా సీపీఐ, సీపీఎం,ప్రత్యేక హెూదా సాధన సమితి, వామ పక్ష యువజన విద్యార్థి సంఘాలు నిరసన తెలిపితే మోడీ ప్రభుత్వం చెపుతారని అన్నారు.సీపీఎం నగర కార్యద ర్శి వర్గ సభ్యులు అర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ గడిచిన 4ఏళ్లుగా కేంద్రంలో బీజేపీతో టీడీపీ అంటకాగి ఇప్పుడు ధర్మ పోరాట దీక్ష ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని రానున్న ఎన్నికలలో టీడీపీ బీజేపీ లను ప్రజలు తరిమి కొట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో సీపీఐ నగర కార్యదర్శి ఎం. పైడిరాజు,స హాయకార్యదర్శి కె. సత్యాంజనేయ,డి. మార్కండేయులు, ఎస్.కె. రెహ్మాన్, జి.రాంబాబు, పి. ఈశ్వరరావు,ఎం .ఎ.బేగం, బి.వెంకట రావు, ఆర్ శ్రీనివాసరావు సీపీఎం పార్టీ లక్ష్మణరావు, రాజేశ్వరరావు, సీపీఐ సీపీఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సమసమాజ స్థాపనే లక్ష్యం

అణగారిన వర్గాల ఐక్యవేదిక కన్వీనర్ తోట రాజీవ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తోట రాజీవ్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశించిన నవ సమ సమాజ నిర్మాణస్థాపనే తమ లక్ష్యమని అణగారిన వర్గాల ఐక్యవేదిక కన్వీనర్ తోట రాజీవ్ తెలిపారు. శుక్రవారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌కు, బీసీ, కాపు కార్పొరేషన్లుకు కేటాయించిన నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వారి సంక్షేమాన్ని ఆలోచించకపోవడం దారుణమన్నారు. అన్ని వర్గాల, జాతుల వారితో ఈనెల 12వతేదీన చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

జన్మభూమి -మా ఊరు అవగహన సదస్సు



ఎన్ఏడి,న్యూస్ లీడర్ జీవీఎంసీ 41 వ వార్డు పరిది ఆశావనిపాలెం పాలెం వద్ద జన్మభూమి -మా ఊరు అవగాహనా సదస్సు నిర్వహించారు .ఈమేరకు టీడీపి వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన అవగహన సదస్సు లో ముందుగా నాయకులు ప్రతిజ్ఞ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ర్యాలీ నిర్వహించారు .కార్యక్రమంలో టీడీపి వార్డు నాయకులు కార్తిక్ (కుట్టా) , సాధికార మిత్ర సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గున్నారు .

భూతాపం తగ్గిద్దాం

- ⇨ సేంద్రియ వ్యవసాయం అమలుచెయ్యాలి
- ⇨ జట్టు స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ పారునాయుడు



పాటలు పాడుతున్న గాయకులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: కవులనోట 'పాట' ప్రకృతి సాగు 'బాట' కార్యక్రమం జట్టుట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రావిశ్వవిద్యాలయం అంబేద్కర్ సమావేశ మందిరంలో ఘనంగా ప్రారంభమైంది.రసాయనక ఎరువుల వాడకంతో వ్యవసాయం చేయడంవలన జరుగుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తూ కార్యక్రమానికి తరలి వచ్చిన రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. ఎరువుల బాగోతం పుస్తకావిష్కరణ ,నృత్యరూపకం, ప్రకృతిమనుగడపై వివిదదేశాల శాస్త్రవేత్తలు రచించిన 'ఇంకా 60ఏళ్ళే' తెలుగు వ్యాసాల సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఈకార్యక్రమంలో ప్రముఖకవులు గద్దర్, అందెశ్రీ,గోరేటి వెంకన్న, ఎం భూపాలరెడ్డి, గొడిశాల జయరాజ్, ప్రత్యేక అతిధులుగా ఏయూ రెక్టార్ ప్రొఫె సర్ ఎం ప్రసాదరావు, ఏయూ ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపల్ కె రామ్మోహనరావు, దియేటర్ ఆర్ట్స్ హెచ్ఓడీ ఎం మధనమోహన్, ఎమిరెట్స్ ప్రొఫెసర్ కెపి సుబ్బారావు, అధికసంఖ్యలో రైతులు పాల్గొననున్నారు.

5,6తేదీల్లో బ్రహ్మకుమారీస్ రజతోత్సవ వేడుకలు



కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ప్రజాపీట బ్రహ్మకుమారి ఐశ్వర్యవిశ్వ విద్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 5,6 తేదీలలో జంగబోయే బ్రహ్మకుమారీస్ 25సంవత్సరాల రజితోత్సవ వేడుకలలో ప్రజలంతా పాల్గొని జయప్రధం చేయాలని నిర్వాహకుడు రాజయోగిని కులదీప్ తెలి పారు. శుక్రవారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మకు మారీ రాజయోగసేవా కేంద్రం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరజతోత్సవాల్లో పాల్గొనడానికి ముఖ్యఅతిదిగా రాజయోగిని జానకిధాణి హాజరవుతున్నారన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఏబీసీ ఆసుపత్రి ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేసిన హార్మోనిహౌస్‌ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బికె శివలీల,బికె రామేశ్వర్రావు పాల్గొన్నారు.

సింహాచలంలో 'జన్మభూమి' రసాబాస

పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించాలంటూ ఆందోళన
సీపీఎం నాయకుడు కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు



మాట్లాడుతున్న బండారు సత్యన్నారాయణ మూర్తి

సింహాచలం, న్యూస్‌లీడర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమిమావూరు కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం సింహాచలంలో జరిగిన గ్రామ సభ రసాబసగా సాగింది. సభలోపెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతుండగా, సిపిఎం నాయకులు, రైతులు పంచగ్రామాల భూసమస్యను పరిష్కరించి అప్పుడు ఇటువంటి కార్యక్రమాలను పెట్టుకొండి అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా గ్రామ సభ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్లే కార్డ్‌లను ప్రదర్శించి బండారు ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ పంచగ్రామాల అంశం న్యాయస్థానం పరిధిలో ఉండటం వలన కాస్త ఆలస్యం అయిందని, అందువలన న్యాయస్థానం కంటే ఎవరూ అతీతులుకారని అన్నారు.న్యాయస్థానంలో సమస్య పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నదన్నారు. అందు కోసం ప్రభుత్వం సింహాచలం దేవస్థానానికి, లబ్దిదారులకు ఎంతభూమి పోతుందో,ఆ భూమిని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి అంతే భూమిని దేవస్థానానికి ఇస్తామని, ఆ విషయాన్ని కోర్టుకు తెలియచేసినట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మార్పుతోనే సమాజాభివృద్ధి : పీఎస్ అవధాని



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ప్రస్తుత ఆచార్యులు డాక్టర్ పి.ఎస్. అవధాని ఆత్మీయ సత్కార సభ స్థానిక పౌర గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు స్వార్ధపరులుగా మారాలన్నారు. ప్రజల డబ్బు ఎంతో వృధాగా పోతోందని, ప్రతిఒక్క పైసాకు లెక్కలు అడిగినపుడే దేశం మారుతుందన్నారు. రాజకీయ నాయకుల మాటలకంటే అవధాని వంటి ప్రొఫెసర్ల మాటలే ప్రజలు నమ్ముతారని, ఎప్పుడూ పాతాలే కాకుండా దేశ పరిస్థితి గురించి వివరించాలన్నారు. సభాధ్యక్షుడు తనను టంగుటూరి ప్రకాశం పంతులు, బులుసు సాంబమూర్తివంటి మహెూన్నతులతో పోల్చడం సరికాదని, అటువంటి నిస్వార్ధ గొప్ప రాజకీయ నాయకుడి స్థాయికి తగనని సున్నితంగా తిరస్కరించారు. టంగుటూరి నిస్వార్ధ సేవా త్యాగ నిరతని ఆయన శ్లాఘించారు. ప్రముఖ న్యాయవాది కె.వి.రామ్మూర్తి మాట్లాడుతూ అవధాని ప్రస్థానం ఏయూకు, విశాఖకు ఎంతో పేరు ప్రతిష్ఠలతో పాటు విద్యావ్యవస్థకు వన్నె తెచ్చిపెట్టారన్నారు. ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నతికి కారకులు, ఎన్నో విద్యా, వైజ్ఞానిక సంస్థలకు మార్గదర్శిగా నిలిచిన అవధానిని సన్మానించడం సముచితమేనన్నారు. అనంతరం అవధాని దంపతులను ఉండవల్లి అరుణ్‌కుమార్, ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆచార్య ప్రసన్నకుమార్, న్యాయవాది రామ్మూర్తి చేతులమీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.ఆర్.ప్రసాద్, పలుకళాశాలల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, విద్యావంతులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ భవనం ప్రారంభం ఎప్పుడో?



నిర్మాణం చేపట్టి నిరూపయోగంగా వదిలేసిన అంగన్‌వాడీ భవనం

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; గత కొన్నేళ్లుగా జీవీఎంసీ 47వ వార్డు ములగాడ పరిధిలో గల హిమచల్‌న గర్‌లో అంగన్ వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో.. స్పందించిన ఎల్ అండ్ టీ సంస్థ అధికారులు సంస్థ సీఎస్ఆర్ నిధులతో... భవనానికి మరమ్మతులను పూర్తి చేసి, ఆరు నెలలు కావడస్తున్న సరే ఆ భవన నిర్మాణంను ప్రారంభిం చడానికి అటు ఎల్ అండ్ టీ కానీ ఇ టు తెదేపా ప్రభుత్వం నాయకులు కానీ ముందుకు రావడం లేదని స్థానికులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. ఆ భవన సముదాయం ప క్కనే ఉన్నటువంటి సామాజిక భవనంలో తాత్కాలికంగా అంగన్ వాడీ ని నానా అవస్థలు పడు తూ నిర్వహిస్తు న్నా అధికారులకు పట్ట దం లేదని వీరంతా మండిపడుతు న్నారు. ఇప్ప టికై నా సంబంధిత అధికారులు, వా ర్డు నాయకు లు తక్షణమే చొరవ చూపి పనులు పర్తయిన అంగన్ వాడీ కేంద్రా న్ని ప్రారంభించి, అందుబా టు లోకి తెవాలని పలువురు కోరుతు న్నారు.

ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య జోరు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్రప్రభుత్వ నిధులతో హెచ్‌బిసిఎస్ఈ ముంబాయి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఐఎపిటి-ఎన్ఎస్ఈజెఎస్ ఒలింపియాడ్‌లో ఏపీ నుండి 20మంది ఎంపిక కాగా అందులో విశాఖజోన్ నుండి శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫిబ్రవరి మాసంలో నిర్వహించబోయే ఇండియన్‌నేషనల్ జూనియర్స్ సైన్స్ ఒలింపియాడ్ లో పాల్గొనున్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనసభ కొమ్మాది ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. ఒలింపియాడ్ ఎంపికైన విద్యార్థులను ఉత్తరాంధ్రా ఎజిఎం-ఎం.వి.సురేష్, రీజినల్ ఇన్‌ఛార్జ్ ఎం.డి.అహ్మద్ ఆలీ అభినందించారు. ఈఫలితాలవల్ల శ్రీచైతన్య యొక్క ఆధిపత్యం మరోసారి కొనసాగిందన్నారు. కెవిటీ, డాక్టర్ ఎఎస్‌రావు, ఆర్ఎంఓ, ఐఎన్‌టిఎస్ఓ వంటి ప్రతిష్ఠాత్మక ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ఆల్‌ఇండియా నెం.1 గా నిలిచిందన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు మాట్లాడుతూ ఇటువంటి అకడమిక్ ప్రోగ్రామ్స్, అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వల్లనే ఘనవిజయాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.


నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు అత్యంత ప్రమాదకరం

డాక్టర్ మల్లాది ఎస్ శర్మ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు 2017-18 అత్యంత ప్రమాదకర బిల్లుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ మల్లాది ఎస్ శర్మ అన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక పౌర గ్రంథాలయంలో విలేకరుల సమావే శం ఏర్పాటుచేసి బిల్లులోని లోప భూయిష్టాలను ఎత్తి చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు ఒక దుర్మార్గపు రాక్షస బిల్లుగా అభివర్ణించారు. ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకమని, వైద్య, విద్య, వైద్యవృత్తి పట్ల కక్ష సాధింపునకు ఈబిల్లు ఒక ఉదాహరణమన్నారు. ఇందులో పొందు పరచిన అంశాలు అమానవీయంగా, అప్రజాస్వామికంగా, నిరంకుశత్వ ధోరణిలో ఉందన్నారు. పెట్టుబడిదారులకు చేయూతనిచ్చేవి ధంగా స్వయం ప్రతిపత్తిగల నియంత్రణఆ సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి దాసోహమనే విధంగా ఉన్నాయన్నారు. ఈబిల్లుపై పార్లమెంట్ సభ్యుల స్పందిస్తూ స్థాయి సంఘానికి నివేదించారు. స్థాయిసంఘం సిఫారసులను బుట్ట దాఖలు చేస్తూ, కంటితుడుపు సవరణలతో బిల్లు మరల మంత్రివర్గ ఆమోదానికి సిద్ధం చేశారన్నా రు. ఐదు సంవత్సరాలకు ఒకసారి పునరుద్ధ రణచేసే వైద్యుల రిజిస్ట్రేషన్‌పై గానీ, వైద్యవిద్యకు నిధులు కేటాయిం పులోగానీ, వైద్యవిద్య అధ్యాపకుల పని పరిస్థితుల మెరుగుదలపైగానీ, వారి వేతనాల హేతుబద్ధ తపైగానీ, వైద్యకళా శాలల స్థాపనలో భూభౌతిక పరిస్థితు లను అనుసరించి సమానత్వం, సమతు ల్యత సాధించడం వంటి ప్రజా ప్రయో జన కర అంవాలు లేకపోవడం పట్ల ఈ బిల్లు నల్లతత్వాన్ని బహిర్గతం చేస్తోం దన్నారు. కేంద్రప్రభుత్వ నిర్ణ యంను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ముక్త కంఠంతో వ్యతిరేకి స్తోందని చెప్పా రు. ఎంసీఐ పదవీకాలం నవం బ ర్ 18తో ముగిసిందని దీని పై 90 రోజులు ముందుగా అధికారిక ప్రకటన వైద్యవి ద్యాలయా లకు, రాష్ట్ర కేంద్ర పాలిత ప్రాంత ప్రభఉత్వాలకు వైద్యవిభాగంకు జారీచెయ్యాలని తెలిసి ఏకపక్ష నిర్ణయంగా రాష్ట్రపతితో ఇటువంటి బిల్లు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని, ప్రజాప్ర యోజనాన్ని అడ్డుకునే చర్యగా అభివర్ణించారు. ఎంసీఐ స్వయంప్రతిపత్తిని నిర్వీర్యంచేస్తూ పూర్తిగా తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలనే కేంద్రప్రభుత్వ చర్య లను వైద్యవిద్య, వైద్యవృత్తి, బహుళ ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఐకమత్యంగా వ్యతిరేకిస్తోందని ఇండియన్ మెడికల్ అసోసియే షన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రవి వాంఖేడ్కర్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ టాండన్ అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి

మహిళాసమాఖ్యజిల్లా కార్యదర్శి విమల



గాంధీవిగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మహిళా సమాఖ్య సభ్యులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: శభరిమల ఆలయంలో మహిళల ప్రవేశంపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యధర్శి ఎ విమల తెలిపారు. మహిళాసమాఖ్య నగర పరిధి ఆధ్వర్యంలో శుక్రవారం జీవిఎంసీ గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అయ్యప్పస్వామి దర్శనానికి వెళుతున్న మహిళా భక్తులను అడ్డుకోవడం తగదన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం వుందన్నారు. ఆర్ఎస్ఎస్ గూండాలపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదుచేసి మహిళలకు రక్షణ కల్పించాలన్నారు.మతవాదాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ చేస్తున్న రాజకీయాల్ని ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈకార్యక్రమంలో జయ,దేవుడమ్మ,నాకాలమ్మ, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

47వ వార్డులో 'ఎంవీవీ' ఉచిత వైద్య శిబిరం



47వ వార్డులో నిర్వస్తున్న ఉచిత వైద్యశిబిరం

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; జీవీఎంసీ 47వ వార్డు శ్రీహరిపురం పరిధిలో గల నెహ్రూనగర్ లెబర్ జంక్షన్‌లో వైకాపా విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎమ్‌వీవీ సత్యనారాయణ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ముఖ్యఅతిథిగా హజరైన వైకాపా వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైయస్ రాజశేఖర్ ప్రభుత్వ హయాంలో ఉన్నటువంటి ఆరోగ్య సేవాలను.. ప్రస్తుతం తెదేపా ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, 108సేవాలు పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్యశిబిరానికి విశేష ప్రజాధరణ లభించిందని, భవిష్యత్తులో అన్ని ఏరియాలలో ఈ వైద్యశిబిరాలను వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయ ప్రసాద్ సహకరంతో ఏర్పాటు చేయనున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ అనీల్, నాయకులు ధర్మాల అప్పారావు, ఎదురు సత్యనారాయణ, బి కృష్ణ, పొలరావు, కె వాసు, వీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ



విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చిన రెక్టార్ ప్రసాద రావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, స్పెషల్ డ్రైవ్ పరీక్షల నిర్వహణ, దూరవిద్య ఎంబిఏ ప్రవేశాల తదితర అంశాలపై ఫోన్ చేసి విద్యార్థులు తమ సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో అకడ మిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, డీన్ ఆచార్య కె.చంద్రమౌళి, ఆచార్య నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామికేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి : మళ్ళ విజయప్రసాద్



శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; భవిష్యత్తు ఎన్నికలలో వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డిని పార్టీ కార్యకర్తలంతా గెలిపించుకోవడానికి కృషి చేయాలని వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పిలుపునిచ్చారు. ఇటీవల భాజపా సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేసిన శరగడం పత్నీరావు, జీవీఎంసీ 48వ వార్డు వైకాపా పార్టీ కార్యాలయంలో మళ్ల విజయప్రసాద్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకోని, పార్టీలోకి చేరారు. ఆయనతో పాటుగా పలువురు కార్యకర్తలు కూడా పార్టీలోకి చేరడంతో వైకాపా నాయకుల్లో నూతనోత్సహన్ని కల్గించింది. ఈ మేరకు మళ్ల మాట్లాడుతూ పదవులను ఆశించకుండా పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసే వారందరినీ అధిష్టానం తప్పక గుర్తింస్తోందని పేర్కొన్నారు. గత ఎన్నికలలో తెదేపా ప్రభుత్వం ఇచ్చినటువంటి 600 హామీలలో ఏ ఒక్కటైనా సక్రమంగా అమలు చేశారా అన్న నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేరకు వారం రోజుల పాటుగా అన్ని ప్రాంతాలలో విధిగా ' నిన్ను నమ్మం బాబు ! ' కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రతి వాహనంపై సంబంధిత స్టిక్కరును జనల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్నీరావుకు చెందిన కార్యకర్తల బృందం పెద్దఎత్తున పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం బహుళపక్షం

మార్గశిర అమావాస్య పూర్తి
మూల మ.3-08 వరకు
వర్జ్యం: ప.1-22 నుండి 3-08 వరకు మరల
వర్జ్యం: రా.1-46 నుండి 3-32 వరకు
దు.ము: ఉ. 6-31 నుండి 8-06 వరకు
రా.కా: ప. 9-16 నుండి 10-47 వరకు

4

విశాఖపట్నం


శనివారం 5-1-2019

రెండో కోణం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖపట్నం విమానాశ్రయంలో హత్యాయత్నం జరిగిన విషయం విదితమే. ఈ హత్యాయత్నానికి సంబంధించి రోజులు గడుస్తున్నాయి.. విచారణ జరుగుతోంది.. నిందితుడు దొరికాడు.. కానీ, అసలు 'కుట్రదారుడు' ఎవరన్నది ఇంకా తేలలేదు. సాధా సీద వ్యక్తి మీద జరిగిన దాడికాదిది. సాక్షాత్తూ ప్రతిపక్ష నేత మీద జరిగిన దాడి. అలాంటప్పుడు, కేసు విచారణ ఎంతవేగంగా జరగాలి.? కానీ, విచారణ నత్తనడకన సాగుతోంది. అసలు హత్యాయత్నానికి సంబంధించి తాజాగా ఓ సంచలన వాస్తవం వెలుగుచూసింది. నిందితుడు శ్రీనివాసరావు, జగన్‌పై అక్టోబర్ 18న తేదీన దాడి చేయాలనుకున్నాడు. కానీ, అక్టోబర్ 17న జగన్ విమానాశ్రయం నుంచి వెళ్లిపోవడంతో శ్రీనివాసరావు వ్యూహం ఫలించలేదు. దాంతో, మరోసారి హత్యకు స్కెచ్ వేసి, రెండో ప్రయత్నంలో సక్సెస్‌ఫుల్‌గా దాడిచేశాడు నిందితుడు. అయితే అదృష్టవశాత్తూ వైఎస్ జగన్ ఆ హత్యాయత్నం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. స్వల్ప గాయంతో క్షేమంగా బయటపడ్డారు. వైఎస్ జగన్ మీద దాడిచేసింది వైఎస్సార్సీపీ అభిమాని..' అంటూ తెలుగుదేశం పార్టీనేతలు చెప్పేసుకున్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి, బీజేపీ సైతం ఇదే విషయాన్ని కుండబద్దలు గొట్టేశారు. వైఎస్ జగన్ మీద అభిమానంతో నిందితుడు చేసిన ఫ్లెక్సీ.. అంటూ ఓ ఫొటోని కూడా ప్రచారంలోకి తీసుకొచ్చారు. రోజులు గడిచి పోతున్నా, విచారణ ముందుకు కదలని పరిస్థితి. తాజాగా, విశాఖ పోలీస్ కమిషనర్ మహేష్ చంద్రలడ్డా ఈ కేసు విషయమై ఆసక్తి కరమైన వివరాలు వెల్లడించడంతో ఒక్కసారిగా రాష్ట్రం ఉలిక్కిపడింది. 'పథకం ప్రకారమే దాడి జరిగింది' అంటూ సాక్షాత్తూ 'సీపీ' చెప్పాక, అధికార పార్టీ ఇప్పటిదాకా చెప్పిన 'కథలు' సొల్లు పురాణమేనని తేలి పోయింది. జగన్మోహనరెడ్డి పై హత్యాయత్నానికి ముందు 45రోజుల నుంచీ ముద్దాయి నిఘా పెట్టాడని సీపీ మహేష్‌చంద్ర లడ్డా తెలిపారు. హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని రెండుసార్లు స్మిమెజ్ చేసి అనవాళ్ళు దొరక్కుండా వుండేందుకు ప్రయత్నించాడని విచారణలో తేలిందన్నారు. గద్దబొమ్మతో వున్న ఫ్లెక్సీని ముద్దాయి ఇంటిముందు ఏర్పాటుచేసుకున్న విషయమై ఫ్లెక్సీతయారుచేసిన వారిని సంప్రదించగా ఆ గద్ద బొమ్మ తనకి ఇష్టమని, దానిని కూడా ఫ్లెక్సీలో వుంచాలని ముద్దాయి శ్రీనివాస్ చెప్పాడన్నారు. ముద్దాయి బ్యాంకుఖాతాలు పరిశీలించగా కేవలం ఇరవైవేల రూపాయిలు మాత్రమే వున్నాయిని, అధికమొత్తంలో ఎలాంటి లావాదేవీలు జరగలేదని వెల్లడించారు. ఈ హత్యాయత్నంలో 'రెండో' కోణం సుస్ప ష్టంగా కన్పిస్తోందిపుడు. నిందితుడి వెనుక 'పెద్దల హస్తం' వుండవచ్చని తేటతెల్లమైపోయింది. ఆ పెద్దలెవరన్నదే తేలాల్సివుంది. 'పబ్లిసిటీ కోసం వైఎస్సార్సీపీనే ఈ దాడి చేయించుకుంది..' అని టీడీపీ నేతలు ఎగతాళి చేశారు. వైఎస్ జగన్ మీద ఆయన కుటుంబ సభ్యులే ఈ దాడి చేయిం చారంటూ అత్యంత వికారపు వ్యాఖ్యల్ని అధికార పార్టీ చేసింది. అప్పట్లు, 'కుట్ర కోణం' బయటకు వచ్చాక కూడా, 'అది పబ్లిసిటీ కోసం నిందితుడు శ్రీనివాసరావు చేసిన దాడి మాత్రమే..' అంటూ అధికార పార్టీకి వత్తాసు పలికే మీడియా ప్రచారం చేస్తుండడం కొసమెరుపు.

బీజేపీ.. అయోధ్య.. ఆర్డినెన్స్

బీజేపీకి తారకమంత్రం లాంటి రామో ఇపుడు మళ్లీ అక్కరకు వచ్చేసింది. అవసరమైంది, అందుకే అటక మీద నుంచి మెల్లగా బయటకు తీసుకువస్తున్నారు. వచ్చే ఎన్నికలలో నమో భరోసా తగ్గిపోతోందని గ్రహించిన వారంతా ఇపుడు రామమందిరం నినాదం అందుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సైతం అక్కడి బీజేపీ ప్రభుత్వం ఒకటే పాట పాడుతోంది. రామ మందిర భూతం మరోసారి సీసాలోంచి బయటపడింది. ఈసారి బీజేపీ దాని నుంచి తప్పించుకునే దారి లేదు. ఎందుకంటే కేంద్రం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. రామమందిరంపై ఇప్పటికే బీజేపీ, ఆరెస్సెస్ విశ్వసనీయత దెబ్బ తినగా, ఇపుడు ప్రధాని నరేంద్ర మోదీ విశ్వసనీయత ప్రమాదంలో ఉంది. నూతన సంవత్సరాదిన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ రామ మందిరం విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి ఉన్న మాట వాస్తవమని అంగీకరించారు. ఇంటర్వ్యూలో మోదీని 'ఎందుకు రామమందిరం ఒక భావోద్వేగ అంశంగా మారింద'ని, దానిపై ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా మోదీ.. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ట్రిపుల్ తలాక్‌పై ఆర్డినెన్స్ తీసుకువచ్చిన విషయంతో ప్రారంభించారు. రామమందిరంపై కూడా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమని చెప్పకనే చెప్పారు. జనవరి 4 తర్వాత సుప్రీంకోర్టు ప్రతి రోజూ కేసు వినేందుకు సిద్ధపడితే, ప్రభుత్వం పని సులభం అవుతుంది.



సరిగ్గా ఐదేళ్లకు ముందు నమో, ఇపుడు మాత్రం రామో. అవును మరి, బీజేపీకి తారకమంత్రం లాంటి రామో ఇపుడు మళ్లీ అక్కరకు వచ్చేసింది. అవసరమైంది, అందుకే అటక మీద నుంచి మెల్లగా బయటకు తీసుకువస్తున్నారు. వచ్చే ఎన్నికలలో నమో భరోసా తగ్గిపోతోందని గ్రహించిన వారంతా ఇపుడు రామమందిరం నినాదం అందుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సైతం అక్కడి బీజేపీ ప్రభుత్వం ఒకటే పాట పాడుతోంది. రామ మందిర భూతం మరోసారి సీసాలోంచి బయటపడింది. ఈసారి బీజేపీ దాని నుంచి తప్పించుకునే దారి లేదు. ఎందుకంటే కేంద్రం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. రామమందిరంపై ఇప్పటికే బీజేపీ, ఆరెస్సెస్ విశ్వసనీయత దెబ్బ తినగా, ఇపుడు ప్రధాని నరేంద్ర మోదీ విశ్వసనీయత ప్రమాదంలో ఉంది. నూతన సంవత్సరాదిన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ రామ మందిరం విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి ఉన్న మాట వాస్తవమని అంగీకరించారు. ఇంటర్వ్యూలో మోదీని 'ఎందుకు రామమందిరం ఒక భావోద్వేగ అంశంగా మారిందని, దానిపై ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా మోదీ.. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ట్రిపుల్ తలాక్‌పై ఆర్డినెన్స్ తీసుకువచ్చిన విషయంతో ప్రారంభించారు. రామమందిరంపై కూడా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమని చెప్పకనే చెప్పారు. జనవరి 4 తర్వాత సుప్రీంకోర్టు ప్రతి రోజూ కేసు వినేందుకు సిద్ధపడితే, ప్రభుత్వం పని సులభం అవుతుంది. కానీ సుప్రీం కనుక రోజూ విచారణకు సుముఖత వ్యక్తం చేయకుంటే, లేదా విచారణ పూర్తయ్యాక తీర్పు వెలువరించకుంటే మాత్రం ప్రభుత్వం, బీజేపీతో పాటు మొత్తం సంఘ్ పరివార్ పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటాయి. అయితే ప్రశ్న ఏమిటంటే, ఎందుకు బీజేపీకి లోక్‌సభ ఎన్నికలకు ముందే రామ మందిరం అవసరం ? ఎందుకు మోహన్ భాగవత్ బహిరంగంగా తాను కోర్టు తీర్పు కోసం వేచి చూడనని, ప్రభుత్వం దీనిపై చట్టం లేదా ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు? ఇలాంటివి చాలానే ఉన్నాయి. సంఘ్ ఈ ప్రకటన ఏదో యథాలాపంగా చేయలేదు. ఇది 2019 లోక్‌సభ ఎన్నికల వ్యూహానికి సంబంధించినది. బీజేపీ, మోదీ ఎంత ప్రయత్నం చేసినా, ఈసారి ఎన్నికలు ఎంత మాత్రం మోదీ వర్సెస్ రాహుల్ గాంధీ కాబోవు. ఎన్నికలు మోదీ వర్సెస్ రాహుల్ గాంధీ అని బీజేపీ భావించినంత కాలం, ఆలయం అంశాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు. మరోవైపు బీజేపీ పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో పోరాడాల్సి ఉంది. అక్కడ జాతీయ అంశాలపైకన్నా ప్రాంతీయ అంశాలపైనే పోరాటం జరుగుతుంది. దానికన్నా ముఖ్యంగా ఎన్నికల్లో కులసమీకరణలు ఎక్కువగా పని చేస్తాయి. అయితే ఆ విషయంలో బీజేపీ చాలా బలహీనం. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై అగ్రవర్ణాల వ్యతిరేకతను మొదట బీజేపీ, సంఘ్ గుర్తించలేకపోయాయి. దానిని వెంటనే వచ్చే ప్రతిస్పందన అని, కొన్ని రోజుల తర్వాత అది అణగిపోతుందని భావించాయి. కానీ అది జరగలేదు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ కేవలం ఒకే ఒక కారణంగా ఓడిపోయింది. బీజేపీని బలపరిచే అగ్రవర్ణాలు అక్కడ ఆ పార్టీకి పూర్తిస్థాయిలో ఓట్లు వేసి ఉంటే అక్కడ ఆ పార్టీకి కనీసం మరో పది పన్నెండు సీట్లు పెరిగేవి. మధ్యప్రదేశ్ ఎన్నికల ఫలితాలకంటే, ఈ అసంతృప్తి సంఘ్ శాఖలు, కార్యకర్తల్లో చర్చనీయాంశం కావడం సంఘ్‌ను కలవరపరుస్తోంది. అందుకే రామమందిరం అంశం బీజేపీ, సంఘ్ రెంటికీ పరిష్కారం కాగలదు. అందువల్లే, రామమందిరం అంశం ఈ రెంటికీ జీవన్మరణ సమస్యగా మారింది. మోదీ కూడా అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని సమర్థించేవారే. అయినా 2014 ఎన్నికల తర్వాత ఆయన దానికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. ఆయన దేశంలోని చాలా ఆలయాలను సందర్శించినా, అయోధ్యకు మాత్రం వెళ్లలేదు. ఎన్నికల్లో గెలవడానికి తన అభివృద్ధి రాజకీయాలు, తన ఇమేజ్ మాత్రం చాలని ఆయన భావించారు. తన మీద ప్రజలకు ఇంకా నమ్మకం సడలేదని అనుకున్నారు. ఒక స్థాయి వరకు అది నిజమైనా, అదే సరిపోదు. ఇప్పుడు పార్టీ మీద, ప్రభుత్వం మీద ఉన్న కోపాన్ని తగ్గించడానికి అయోధ్యను మించిన భావోద్వేగాలకు సంబంధించిన అంశం మరొకటి లేదు. తన రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ ఎన్నో రిస్క్‌తో కూడిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు ఆయన ఎదుట మరో సవాలు ఉంది. బహుశా ఇది అన్నిటికన్నా పెద్ద సవాలు కావచ్చు. ఒకవేళ సుప్రీంకోర్టు అయోధ్యపై విచారణ చేపట్టకుంటే లేదా విచారణ చేపట్టినా తీర్పు వెలువరించకుంటే, ప్రధాని ఎన్నికలకు ముందే ఆర్డినెన్స్ తీసుకువచ్చే రిస్క్ తీసుకుంటారా?


మోదీ చాలాసార్లు పార్టీకన్నా దేశ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రైతుల రుణమాఫీ అందుకు తాజా ఉదాహరణ. కానీ ఇప్పుడు సమస్య రామమందిరానికి సంబంధించినది. ఇప్పుడాయనపై సంఘ్, ఆలయ నిర్మాణాన్ని సమర్థించే వారి నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉంది.

ఇటువంటి కీలకమైన వేళ మోదీ ఏం చేయబోతారన్నది ఇపుడు బీజేపీతో పాటు, దేశం మొత్తం ఎదురుచూస్తోంది. నిజానికి మోదీకి మొదటి మూడేళ్ల కాలం కూడా చాలా కలిసివచ్చింది. ఆయన కత్తికి ఎదురులేకుండా పోయింది, పైగా, ఉత్తరప్రదేశ్‌లోనూ నాలుగింట మూడు వంతుల మెజారిటీని కట్టబెట్టి దేశంలో అతి పెద్ద రాష్ట్రంలో జనం వెన్నంటి ఉన్నారు. ఇన్ని అనుకూలతలు ఉన్నప్పటికీ, మోదీ మాత్రం రామ మందిరం నిర్మాణం విషయంలో పెద్దగా పట్టించుకోలేదనే చెప్పాలి. అప్పట్లోనే ఆయన కనుక కనీసమాత్రమైన శ్రద్ధ కనబరచి ఉంటే ఈపాటికి అక్కడ భవ్యమైన రామాలయం నిర్మాణం అయ్యేది. ఇపుడు చూస్తే ఎన్నికలు చాలా దగ్గరకు వచ్చేశాయి. ఈ పరిస్థితులలో మోదీ ఆర్డినెన్స్ తీసుకురావడం అంటే సాహసమే చేయాలనుకోవాలి. మరి, దానికి ఆయన సిద్ధపడి ఉన్నారా అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు. ఏది ఏమైనా ఒకనాడు అయోధ్య రామమందిరం చుట్టూ దేశ రాజకీయాలను తిప్పి బాగానే లాభపడిన బీజేపీకి ఇపుడు అదే అంశం పులి మీద స్వారీ చేసిన తీరున పరిణమిస్తోంది. ఈ పులి మరి, కాషాయదళాన్ని ఏ తీరాలకు చేరుస్తుందో చూడాలి.

మితిమీరుతున్న అజ్ఞానం

శ్లో అజ్ఞః సుఖమారాధ్యః సుఖతర మారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం నరంజయతి

"ఏమీ తెలియనివారికి తేలికగా నచ్చచెప్పవచ్చు. బాగా తెలిసినవారికి ఇంకా తేలికగా చెప్పవచ్చు. తెలిసీ తెలియనివాళ్ళకు చెప్పడం బ్రహ్మకు కూడా సాధ్యం కాదు" అని భర్తృహరి చెప్పిన మాట నిజమే! ఇటీవల హేతువాదుల పేరుతో కొందరు చేస్తున్న 'తంతు' ఇలాంటి ప్రహసనాన్నే తలపిస్తుంది. భారతదేశంలో అనేక గ్రంథాలు పుట్టాయి. వాటిలో షడ్దర్శనాలు కూడా ఉన్నాయి. షడ్దర్శనాలల్లో భౌతిక విషయాలు చెప్పే కణాదమహర్షి, కపిల మహర్షి సూత్రాలు ఉండడం విశేషం. నాస్తికులను కూడా గౌరవించే సంప్రదాయం మనది. కానీ ఇటీవల మేధావుల పేరుతో, కులవాదుల పేరుతో, హేతువాదుల పేరుతో హిందూ ధర్మంపై దాడి చేస్తున్న వైనం మనం ఆరా చేసుకోవాల్సి ఉంది. టీవీల్లో కూర్చొని చర్చల పేరుతో హిందూ ధర్మానికి లేనిపోని 'యుక్తుల' ఆపాదించి హిందూ సమాజ మనోభావాలు కించపరుస్తున్నారు. సంప్రదాయాలు, స్వామీజీలను, పండుగలను విమర్శించడం టీవీ చానళ్ల నిత్యకృత్యమైంది. ఉదాహరణకు ఉగాది పండుగనాడు కాల విశేషాలను తెలుసుకోవడానికి 'పంచాంగ పఠనం- శ్రవణం' చేస్తుంటాం. ఇది మన సంప్రదాయం. సరిగ్గా దేశమంతా పంచాంగ పఠనం చేస్తుంటే ఓ ఛానెల్ వాళ్ళు పంచాంగంలో సత్యమెంత? అనే హెడ్డింగుతో పంచాంగాన్ని తిట్టిపోస్తుంటారు (మొన్న ఉగాదికి ఇదే జరిగింది). ఎవరో ఓ స్వామి తప్పుచేశాడని స్వాములందరినీ అదే గాటన గట్టి ఓ కార్యక్రమం ఇంకో ఛానెల్ పెడుతుంది. పుట్టపర్తి భగవాన్ సాయిబాబా చేసిన మంచి పనులు వాటి ఫలితాలు ఏ టీవీవారూ చూపించరు. కానీ అక్కడ ఏదైనా జరుగరానిది జరిగితే గోరంతలు కొండంతలు చేయడం, విషయాల్ని చీల్చి చెండాడడం మనం చూస్తున్నాం. ఎందరో స్వామీజీలు మహనీయులు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. ఎందరినో ఉద్ధరించారు. వాళ్ళ గురించి ఎక్కడా ఒక్క ముక్క రాయరు. అలాగే కన్నుల పండువగా ఏటపాక (భద్రాచలం) లో అతిరాత్ర మహాయాగం జరుగుతుంటే అక్కడ హేతువాదులు సమావేశం పెట్టి యాగాలను విమర్శిస్తున్నారు. అలాగే ఇతర మతస్థుల కార్యక్రమాలు జరుగుతుంటే సమావేశాలు పెట్టి విమర్శిస్తారా? టీవీల్లో దసరా పండుగనాడు మహిషాసురుడు గొప్పవాడని చర్చలు చేస్తున్నా, దీపావళినాడు నరకాసురుడు మహత్ముడని వాదిస్తున్నా హిందూ సమాజం భరించడం గొప్ప విశేషం. ఈ ధోరణి మారకుంటే హిందూత్వం దెబ్బతినడం ఖాయం. ఇప్పటికైనా టీవీలు, పత్రికలు ఈ దేశంలోని మెజారిటీ ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని సంప్రదాయాలను గౌరవించాలని హిందూ సమాజం కోరుకొంటున్నది.



దిన ఫలాలు

శనివారం -5-1-2019

మేషం: సంగీత, సాహిత్యాలపై శ్రద్ధను కనబరుస్తారు. ఉపాధి మార్గాలు కలిసి వస్తాయి. సహోదరీవర్గం వల్ల అభిమానం కలిగి ఉంటారు. ఉన్నత విద్యాభ్యాసానికి మార్గాలు.

వృషభం: కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. రాజకీయ, వ్యాపారరంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. విషయంలో మీది కేవలం భ్రాంతేనని తేలిపోతుంది.

మిథునం: దైవదర్శనం చేసుకుంటారు. కఠినమైన మనస్తత్వం కలిగిన వారితో పనిచేయాల్సి వస్తుంది. అందరిలోనూ ప్రత్యేకత సాధించుకోవాలనే కోరిక బలపడుతోంది.

కర్కాటకం: ప్రశాంతంగా లభించిన విషయాలను అవగతం చేసుకోవడం మంచిది. మంచి ఆశయంతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. సంతోషానికి కారణం అవుతుంది.

సింహం: విదేశీయాన వ్యవహారాలు సానుకూలపడతాయి. కీలక వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ఆలోచనలలో స్పష్టత ఏర్పడుతుంది.

కన్య: హాస్యచతురత కలిగి ఉంటారు. చతుర సంభాషణలు సాగిస్తారు. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. పరోపకార బుద్ధి వల్ల జౌనత్యం మరింతగా పెంపొందుతుంది.

తుల: మార్పులను ఆమోదించరు. ఒప్పందాలు వాయిదా పడతాయి. వృత్తి-ఉద్యోగాలపరంగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

వృశ్చికం: ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం. చెల్లింపుల కోసం ఒత్తిడి అధికమవుతుంది. సన్నిహితవర్గం వల్ల లబ్ధి పొందుతారు. వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

ధనుస్సు: మధ్యవర్తి వ్యవహారాలు లాభిస్తాయి. అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. తనతోటి ప్రధాన ప్రస్తావాన శాలవుతాయి. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

మకరం: మాటమీద నిలబడే వ్యక్తిగా పేరు పొందుతారు. ఆదాయ మార్గాలను వృద్ధికి కొత్త ప్రణాళికలను రూపొందిస్తారు. కొత్తవ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

కుంభం: క్రయవిక్రయాలలో లబ్ది పొందుతారు. బంధు మిత్రుల ప్రశంసలను అందుకుంటారు. ముక్కుసూటిగానూ వ్యవహరిస్తారు. వస్త్రాలను కొనుగోలు చేసే సూచనలు.

మీనం: ఉపకారానికి ప్రత్యుపకారం లభిస్తుంది. న్యాయపరమైన వివాదాలు సంబంధించిన కొన్ని బుజువులు లభిస్తాయి. మౌనాన్ని ఎక్కువగా పాటిస్తారు. కృషిని ఎక్కువగా నమ్ముకుంటారు.

విమానంలో ఒక్కరే ఉంటే!

ఒక విమానంలో ఒక్కరే ప్రయాణం చేయాల్సి వస్తే ఎలా ఉంటుంది? ఒకవైపు భయం వేసినా, మరో వైపు థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఇలాంటి అరుదైన అవకాశం ఒక అమ్మాయిని వరించింది. ఇంతకీ ఎవరా అమ్మాయి? తన పేరు లూయిసా ఎరిస్పే. గతేడాది డిసెంబర్ 24న దావోస్ నుంచి మనీలాకు వెళ్లేందుకు పీఆర్ 2820 విమానంలో టికెట్ బుక్ చేసుకున్నది. ప్రయాణ సమయం రానే వచ్చింది. విమానంలోకి ఎంటర్ అయింది. లోపలికి వెళ్లి చూడగా విమానం అంతా ఖాళీగా ఉన్నది. అక్కడ సిబ్బంది తప్ప, ఒక్క ప్రయాణికుడు కూడా లేడు. దీంతో లూయిసా ఒంగు తిన్నది. విమానంలో తాను ఒక్కతే అని విమానం ఎక్కాక తెలిసింది. లూయిసా మొదట్లో కంగారుపడి నప్పటికీ.. ఆ తర్వాత అంతా సర్దుకున్నది. ఇకేముంది దీంతో ఫోటోలు దిగి. విమానానికి తానే మహారాణి అన్నట్టు ఆడి పాడింది. అక్కడి సిబ్బందితో సెల్ఫీలు తీసుకుంటూ చాలా ఎంజాయ్ చేసింది. ఆ ఫోటోలను తన ఫేస్‌బుక్ పేజ్‌లో పోస్ట్ చేయడంతో పోస్ట్ కాస్త వైరల్ అయింది. విమానానికి మహారాణి అంటూ తన ఆనందాన్ని ఫేస్‌బుక్ లో పోస్ట్ పెట్టింది. గమ్యస్థానానికి చేరుకోగానే విమాన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది. ఎంతమంది విమానంలో ఉన్నారనేదాన్ని పట్టించుకో కుండా ఒక్కరినైనా సరే గమ్యస్థానానికి చేర్చడంలో ఫిలిప్పీన్స్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఎంతటి కమిట్‌మెంట్‌తో పనిచేస్తుందో అని చెప్పడానికి ఈ సంఘటన నిదర్శనమని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



చరిత్రలో - జనవరి 5



ప్రపంచ పాల దినోత్సవం

1531 : మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ మరణం (జ.1483).

1592 : మొఘల్ సామ్రాజ్యపు ఐదవ చక్రవర్తి షాజహాన్ జననం (మ.1668).

1893 : భారత దేశంలో ప్రముఖ గురువు పరమహంస యోగానంద జననం (మ.1952)(చిత్రంలో)

1902 : స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్. కృష్ణసామి నాయుడు జననం (మ.1937).

1931 : తెలుగు మరియు కన్నడ సినిమా దర్శకుడు కె.ఎస్.ఆర్.దాస్ జననం (మ.2012).

1973 : హిందీ నటుడు,నిర్మాత, సహాయ దర్శకుడు ఉదయ్ చోప్రా జననం.

1985 : స్వాతంత్ర్య సమరయోధులు, కవి, సంస్కృతాంధ్ర పండితులు గరికపాటి మల్లావధాని మరణం (జ.1899).

1986 : భారతీయ రూపదర్శి మరియు బాలీవుడ్ నటి దీపిక పదుకోనె జననం.

1955 : పశ్చిమ బెంగాల్ మొదటి మహిళా ముఖ్యమంత్రిణి మమతా బెనర్జీ జననం. మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి. ఈమె 5 జనవరి 1955 నాడు మమతా బెనర్జీ (బందోపాధ్యాయ) పుట్టింది. దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన ప్రోమిలేశ్వర్ బెనర్జీ, గాయత్రి బెనర్జీ లకు పుట్టింది. 1970 దశకంలో రాజకీయ జీవితం ప్రారంభించి, అతివేగంగా, (1976-1980) రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పదవిని పొందింది. జాగమయాదేవి కాలేజ్ లో ఆనర్స్ డిగ్రీ, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఏ (ఇస్లామిక్ చరిత్ర) పట్టాను పొందింది. శ్రీ శిక్షాయతన్ కాలేజి నుంచి ఉపాధ్యాయ విద్యలో కూడా పట్టా పొందింది. జోగేష్ చంద్ర కళాశాల నుంచి 'లా' డిగ్రీని పొందింది. మొదటి పట్టభద్రులకు ఇదే మొదటి పేరు, భారత దేశమంతటా పేరున్నదని. 1984 నాటికి పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష కూటమి మహాయోధులు రాజకీయ రంగ ప్రముఖులుగా వున్న కాలంలో మమతా బెనర్జీ ఒక విద్యార్థినాయకురాలు. కాంగ్రెస్ నాయకుడు సుబ్రతా ముఖర్జీ నాయకత్వంలో, విద్యార్థిరాజకీయాల్లో ముఖ్యంగా కనిపించే, ఈ 'అగ్నిజ్వాల', ఆ కాలంలో వామపక్షంలో, బాగా పేరు ప్రతిష్టలున్న నాయకుడు 'సోమనాథ ఛటర్జీ'ని 1984 ఎన్నికలలో పోటీచేసింది.

మహాభారతం

దృష్టద్యుమ్నుని ద్రోణ సంహారం

ఆలోచించండి! అబద్ధం ఆపద్ధర్మం" అన్నాడు భీముడు.అబద్ధం ఆడడమా? మానడమా? తేల్చుకోలేని స్థితిలో తలపట్టుకున్నాడు ధర్మరాజు."ధర్మనందనా! నిజం చెప్పు! అశ్వత్థామ చనిపోయాడా" మళ్ళీ అడిగాడు ద్రోణుడు."నీ మాట తప్ప నేనెవరి మాటా నమ్మను! ఎందుకంటే నువ్వు అధర్మానికి పాల్పడవు. అబద్ధం ఆడవు. చెప్పు! నిజం చెప్పు" రెట్టించాడు ద్రోణుడు. ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. అసహనానికి గురయ్యాడు ధర్మరాజు."నువ్వు నిజమే చెప్పవయ్యా! కాకపోతే నేను చెప్పినట్టుగా చెప్పు" అన్నాడు కృష్ణుడు."చెప్పు పర మాత్మా! నువ్వు ఎలా చెప్పమంటే అలా చెబుతాను" అనందించాడు ధర్మరాజు.

"అశ్వత్థామ చనిపోయాడు అన్న మాట గట్టిగా అరచి చెప్పు! ఎవరా అశ్వత్థామ? మన భీమసేనుడు చంపిన ఏనుగు. ఆ మాటని నోట్లో గొణుక్కో చిన్నో 'అశ్వత్థామ హతః' అన్నది అరచి చెప్పి, 'కుంజరః' అన్నది నీలో నువ్వు చెప్పుకో! చాలు! నీ ప్రతిమా నెరవేరుతుంది. మా మాటా చెల్లుతుంది" అన్నాడు కృష్ణుడు.ఆలోచించగా ఆలోచించగా అంతకంటే మరో దారి కనిపించలేదు ధర్మరాజుకి. విధి రాతను ఎవరూ తప్పించలేరనుకున్నాడు. లోలోపల విలపిస్తూ ఆశించాడు. ఫలితంగా ద్రోణు నితో ఇలా అరచి చెప్పాడు ధర్మరాజు."అశ్వత్థామ హతః" "కుంజరహః" అన్నది మనసులో అను కున్నాడు. అంతే! భూమికి అంతెత్తున లేచి అరివిరుల్ని అంత మొందిస్తోన్న ద్రోణుని రథం ఒక్కసారిగా కుప్పకూలింది. పాండవులకు అన్యాయం చేస్తున్నానన్న తలంపుతో పాటు, విశ్వామిత్ర, జమదగ్ని మునీశ్వరులు చెప్పిన మాటలు గుర్తుకొచ్చి 'అయిపోయింది! తన పని అయిపో యిందిక' అనుకున్నాడు ద్రోణుడు. పదే పదే అశ్వత్థామను గుర్తు చేసుకున్నాడు. కళ్ళు చెమ ర్చాయి. ఏకధారగా రోదించసాగాడు. అదే అదనుగా ద్రోణునిపై దృష్టద్యుమ్నుడు శర ప్రయోగాలు ఆరంభించాడు. యుద్ధం చేయాలని లేదు ద్రోణునికి. అయినా శత్రువుని ఎదుర్కొనక తప్పదనుకు న్నాడు. దివ్యాస్త్రాన్ని గురి పెట్టాడు. మంత్రోచ్చారణ చేసేందుకు కళ్ళు మూసుకున్నాడు. మంత్రం గుర్తు రాలేదు. ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దాంతో సామాన్య బాణాలతోనే దృష్టద్యుమ్నుని ఎదుర్కొని అతని రథాన్ని ముక్కలు చేశాడు. గుర్రాలను చంపేశాడు. సారథిని కూడా నేల కూల్చాడు. దృష్టద్యు మ్నుడు గదాయుద్ధాన్ని ప్రయోగించాడు. దాన్ని కూడా చూర్ణం చేశాడు ద్రోణుడు. కత్తుతో కదనరంగంలోకి దూకాడు దృష్టద్యుమ్నుడు. ద్రోణుని రథాశ్వాలను చంపే శాడు. సారథిని తెగ నరికాడు. ఆగ్రహో ద్రోణుడు. బాణ పరంపరతో దృష్టద్యుమ్నుని కత్తులను కలికంలోకి లేకుండా చేశాడు. డిక్కులు చూడసాగాడు దృష్టద్యుమ్నుడు. నిరాయుధుడై నిలబడ్డాడు. అతని స్థితి గమనించి అక్కడకు క్షణాల్లో చేరుకున్నాడు సాత్యకి. ద్రోణుని మీద పుంఖాను పుంఖంగా శర ప్రయోగం చేశాడు. ద్రోణుని అవి బాగా నాటుకున్నాయి. బాధిం చాయి. ఇంతలో భీముడు అక్కడకు చేరుకున్నాడు. దృష్టద్యుమ్నుని తన రథం మీదకి చేర్చుకున్నాడు. దూరంగా తొలగిపోయారు ఇద్దరూ. "అవకాశం కోసం నిరీక్షించు! గురుదేవులు నీ చేతిలోనే మరణిస్తాడు" అన్నాడు భీముడు. దృష్టద్యుమ్నునికి ధైర్యాన్ని చ్చాడు. నాలుగున్నర రోజుల పాటు ద్రోణుడు అవిరామయంగా యుద్ధం చేశాడు. ఐదవ రోజు మరి యుద్ధం చేయ కూడదనుకున్నాడు. అశ్వత్థామను తలచు కుంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు. కన్నీళ్ళతోనే యుద్ధం చేస్తూ కౌరవ వీరుల్ని చూసి ఇలా అన్నాడు."యోధులారా! సైన్యాధ్యక్షునిగా నా ధర్మం నేను నిర్వర్తించాను. అలుపెరుగక పోరాడాను. అయిపోయింది. ఇక యుద్ధం చేయడం నా వల్ల కాదు. పుణ్యలోకం చేరుకోవాలనుకుంటున్నాను. ఇదిగో! విల్లుని, బాణాలను వదిలేస్తున్నా"న్నారు ద్రోణుని చేతి లోంచి ధనుర్బాణాలు నేలపై పడి చెల్లా చెదురయ్యాయి. ద్రోణుడు కళ్ళు మూసుకున్నాడు. యోగనిద్రలోకి ప్రవేశం చాడు."ఇదే అవకాశం! వెళ్ళు! గురుదేవుల్ని చీల్చి చెండాడు" దృష్టద్యుమ్నుని ప్రోత్సహించాడు భీముడు. పెద్ద కత్తి పట్టుకుని పరుగుదీశాడు దృష్టద్యుమ్నుడు. అప్పటికే ద్రోణు డు శరీరాన్ని పరిత్యజించి జ్యోతిర్మూలను ప్రభావ స్వరూప అంతో గగన మధ్యంలోకి ప్రవేశించాడు. దేవతలు అభినందనలు అందుకుంటూ పరమ పదం చేరుకున్నాడు. రథం మీద ఇప్పుడున్నది కేవలం అతని శరీరం మాత్రమే! ఆ సంగతి తెలియని దృష్టద్యుమ్నుడు ఒక్క గెంతులో ద్రోణుని సమీపించి జుత్తు పట్టుకుని నేల మీద లాక్కొచ్చాడు. కత్తితో అతని కంఠాన్ని ఖండించాడు.



పాడి రైతులకు సంక్రాంతి బోనస్



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: హెరిటేజ్ పాలు డైరీ పాడి రైతులకు సంక్రాంత్రి బోనస్ 1. కోటి 83 లక్షలు రూ. ప్రకటించడంతో పాడి రైతులు ఆనందం వ్యక్తం చేశారు 110. గ్రామంలో 1622. మందికి. పాడి రైతులకు 6నెలల బోనస్ విడుదల చేసినట్లు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు శుక్రవారం అచ్యుతాపురం మండలం ఖాజీపాలెం గ్రామంలో ప్రకటించారు. పాడిరైతు. బి. సన్యాసిరావు మరణించగా ఆ కుటుంబ సభ్యులకు రూ.25 వేలు చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని డైరీ కంటే అధిక రేట్లు ఇస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా హెరిటేజ్ డైరీ ఉంటుందని ఆయన తెలుపుతూ ఎటువంటి ప్రీమియం చెల్లించకుండా పాడిరైతులు ప్రమాదంలో చనిపోతే 2 లక్షల రూపాయలు అంగవైకల్యం పొందిన వారికి 2 లక్షల రూపాయలు సహజ మరణానికి 25. వేల రూపాయలు పాడి రైతు పిల్లలకు 10.వ తరగతిలో 90/ శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు 2. వేల రూపాయలు ఉపకార వేతనం అందించారు పశువుల ఇన్సూరెన్స్ కి సబ్సిడీ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో అందరికీ చేయూత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. పి.నాగేశ్వరరావు జి త్రినాధ రావు. కే గిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని దిబ్బపాలెం, పాపయ్య సంతపాలెం, మార్టూరు గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలాను దిబ్బపాలెంలో సభలో తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని నిధులు మంజూరు చేయించినందుకు రైతులు, నాయకులు అభినందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ నాలుగు లక్షల రూపాయలతో నిర్మించిన చెత్తతో సంపద చేకూర్చే భవనాన్ని ప్రారంభించారు. దిబ్బపాలెం హైస్కూలులో విద్యార్థులను ప్రశ్నించి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. పాపయ్య సంతపాలెం పంచాయతీలో హాజరైన ఎమ్మెల్యే పీలాను మాకవరం గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌జీఏస్ కూలీలు కలసి సంవత్సరం రోజులుగా కూలి డబ్బులు మా అకౌంట్లలో పడలేదని అడిగారు. దీనిపై డీఆర్‌పీ ఏపీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారిపై అగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా మహిళలు తమ అకౌంట్లలో డబ్బులు పడలేదని అడగగా దీనికి వెలుగు అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. పాపయ్యపాలెం, ఇతర పంచాయతీలలో కూడా రెవెన్యూ పాసుపుస్తకాలు నెలల తరబడి తిప్పుకుంటున్నారని, మంజూరు చేయడం లేదన్నారు. పాపయ్య సంతపాలెంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి పింఛన్లను అందిస్తున్నారని అన్నారు. దిబ్బపాలెం గ్రామంలో తుమ్మపాల ఇరిగేషన్ కాలువపై నుంచి శ్మశానవాటికకు ఐదులక్షల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. దిబ్బపాలెం గ్రామానికి ఐదు కోట్ల 42లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. 12లక్ష లతో సీఎం రిలీఫ్‌ఫండ్ అందించామన్నారు. కరెంట్ టవర్‌లైన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని త్వరలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, గంగిరెడ్ల గోవింద, దాడి అర్జునమ్మ, నాయకులు పీలా అప్పారావు, నారపిన్ని అప్పారావు, దాడి అప్పల నాయుడు, కొణతాల శ్రీనివాసరావు, గంగుపాం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికి కూడా సంక్షేమ ఇస్తూ, గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. శుక్రవారం ఆరవ విడత జన్మభూమిలో భాగంగా ఎలమంచిలి మున్సిపాలిటీలో ఎర్రవరం, ఫైర్ ఆఫీసు కాలనీలో నిర్వహించిన జన్మభూమి – మన ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా చేయడం జరుగుతుందని త్వరలోనే ఇంటింటికి త్రాగునీరు పైపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరు ప్రసాద్‌రాజు, కౌన్సిలర్ సి.శేషరత్నం, పట్టణ కార్యదర్శి పిట్టా శ్రీను, మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



చెత్తతో సంపద కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ భవానీ, ఎమ్మెల్యే పీలా

రమేష్‌బాబు ఆశయాలను నెరవేర్చడమే పౌర్ణమి సంస్థ లక్ష్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: స్వర్గీయ కర్రి రమేష్‌బాబు బౌతికంగా లేకపోయినా ఆయన ఆలోచనలను, ఆశయాలను నెరవేర్చడమే పౌర్ణమి సేవా సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు దువ్వూరి శ్రీనివాసరావు, ప్రముఖ బెల్లం వర్తకులు, గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు (ఎస్ఎల్‌జీటీ), పౌర్ణమి సేవా సంస్థ ప్రతినిధులు, ఆళ్ల నాయుడు (అప్సర), పెతకంశెట్టి ఆదికోటి, కర్రి సుబ్రహ్మణ్యం, ఆడారి శివాజీ, బుద్ద సోమేశ్వరరావు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ నారాయణరావు

ఢిల్లీ లాఠీ చార్జ్‌కు నిరసనగా మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్

ఢిల్లిలో జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా శుక్రవారం జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నర్సీపట్నం అబీద్‌సెంటర్ వద్ద మోదీ దిష్టిబమ్మను దగ్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం వామపక్షాలు, జనసేన ఇతర ప్రజాసంఘాలు కలిసి ఢిల్లిలో నిరసన చేయడంతో అక్కడ పోలీసులు లాఠీచార్జ్ చేయడం అన్యాయమని ఇక్కడ వామపక్ష పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, డిసిహెచ్.రాజుబాబు, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామ్మూర్తి, మండలాల కార్యదర్శి అజయ్‌బాబు, తాతబ్బాయి, శ్రీనివాసచౌదరి, సిపిఎం నాయకులు డి.సత్తిబాబు, ఎ.రాజు, జనసేన నాయకులు అశోక్‌బయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేసిన చంద్రబాబు ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టాక బీసీలకు తీవ్ర అన్యాయం చేసి ఎన్నికల హామీలను మరిచారని మాజీ శాసన సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం గవరపాలెం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ బీసీ కులాల అధ్యయన కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు బీసీలకు వాగ్ధానాలను అమలు చేయ కుండా చంద్రబాబు ప్రభుత్వం కాలయాపన చేస్తుంద న్నారు. బీసీల సమస్యలను తెలుసుకొని వచ్చే ఎన్నికల లో జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే బీసీలకు ఏవిధంగా న్యాయం చేయాలన్న విషయాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ విషయాలన్నింటిని నవరత్నాలతో పాటు బీసీలను ఏవిధంగా ఆదుకుంటామనే విషయాలను ఎన్నికల మ్యానిఫెస్టో పొందుపరచడం జరుగుతుందని ఆయన అన్నారు. తాను అధికారంలోకి వస్తే బీసీలకు ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు కేటాయిస్తానని చంద్రబాబు ఎన్నికల వాగ్ధానం చేసి ఆ మాటమరిచారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే బీసీలకు తగు న్యాయం చేస్తారన్నారు. కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి బీసీలంతా వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, వరుదు కళ్యాణి, మళ్ల బుల్లిబాబు, దంతులూరి దిలీప్‌కుమార్, కొటాన రాము, కొణతాల మురళీకృష్ణ, కుండల రామకృష్ణ, జాజుల రమేష్, భీశెట్టి జగన్, ఏవీ రత్నకుమారి, బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి

6న ఆంధ్రా స్కూల్ ఇన్నోవేషన్ సదస్సు

అనకాపల్లి టౌన్/ పరవాడ, న్యూస్‌లీడర్: ఉక్కునగరం చైతన్య పబ్లిక్ స్కూలులో ఈ నెల 6వ తేదీన ఆంధ్రా స్కూల్ ఇన్నోవేషన్ ఎంట్రప్రెన్యూర్ షిప్ సమిట్‌ను నిర్వహిస్తున్నట్లు పాఠశాల సీఈవో డాక్టర్ కంభం మేఘన శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ముఖ్యమంత్రి ఐటీ సలహాదారు జయచౌదరి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాసరావు, పైడా కాలేజీ ఫౌండర్ పైడా కృష్ణ ప్రసాద్, జీవీఎంసీ ప్రధాన కమిషనర్ ఎం.హరినారాయణ, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సీఈవో ఆర్ఎస్ విన్నీ పాత్రో, గీతం యూనివర్శిటీ ప్రెసిడెంట్ శ్రీభరత్, బిజినెస్ ఎడిటర్ టీవీ 5 వసంతకుమార్‌లు సదస్సుకు హాజరుకానున్నారని ఆమె తెలిపారు. ఈ సదస్సుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తుని తదితర ప్రాంతాల నుంచి సుమారుగా ఎనిమిదివేల మందికి పైగా ఆహుతులు హాజరుకానున్నారని తెలిపారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ లోనే సెంటర్ ఫర్ ఎక్సిలెన్స్ స్కూలు సదస్సును నిర్వహించడం ఇదే ప్రథమమన్నారు. శిష్టి వరల్డ్ స్కూల్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో పిల్లలు పాఠశాల దశ నుంచే వ్యాపారం రంగంలో పిల్లలు ఏవిధమైన నైపుణ్యం సంపాదించుకునే అంశంపై నిపుణులు వివరిస్తారన్నారు. ప్రస్తుతం చాలా మంది యువత పేరున్న విద్యా సంస్థలలో పెద్దపెద్ద డిగ్రీలు సంపాదించినప్పటికీ ఉద్యోగ అవకాశాలురాక చాలా మంది యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి కారణం మనదేశంలో ఉద్యోగం లేకకాదని, ఆ ఉద్యోగానికి సరిపడే నైపుణ్యం లేకపోవడమే కారణమని ఆమె అన్నారు. ఈమేరకు ప్రాథమిక దశ నుంచే పిల్లలు పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రణాళికలో భాగమే ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, మరికొన్ని విద్యా సంస్థలతో కలిసి సంయుక్తంగా ఆంధ్ర స్కూల్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు పాఠశాల 24వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కంభం మేఘన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్టు సొసైటీ సుశీలరాణి, చైతన్య పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ ఇ.చంద్రిక, శైలజ, శ్యామసుందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఈవో మేఘన

దర్జాలేని దర్జీల జీవితాలు

మాడుగుల, న్యూస్‌లీడర్: సంక్రాంతి పండగ వచ్చిందంటే గతంలో దర్జీలకు చేతినిండా పని ఉండేది. ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులపై అందరు మోజు చూపడంతో దర్జీలు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవేణుగోపాల సాయి మోదమాంబ టైలర్స్ అసోసియేషన్ మాడుగుల మండల అధ్యక్షుడు ఒమ్మి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వృత్తిపరంగా ఎటువంటి ప్రోత్సాహం అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాడుగుల మండలంలో 150 మంది టైలర్లు ఇదే వృత్తిలో జీవిస్తున్నారని అన్నారు. మాడుగులలో 50మంది టైలర్లు ఇదే వృత్తిలో కొనసాగుతున్నారని చెప్పారు. 55సంవత్సరాల నుంచి ఒమ్మి నూకరాజు, బసవ సత్యారావు, యాకూబ్ ఇదే వృత్తిలో మంచి గుర్తింపు పొందారని అన్నారు. ప్రస్తుతం టైలర్ల వైస్ ప్రెసిడెంట్‌గా వి.రమణ, కార్యదర్శిగా రెడ్డి కొండబాబు, మండల కార్యదర్శిగా మట్టా కొండబాబు, కోశాధికారిగా సూరిశెట్టి జగదీష్, జాయింట్ సెక్రటరీగా దాకమారి చిన్నారావు నియమించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆదరణ పథకంలో టైలర్లకు పనిముట్లను అందజేయాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న ఒమ్మి నాగేశ్వరరావు

ఉత్తమ ఉపాధ్యాయురాలు భాగ్యలతకు సన్మానం

చింతపల్లి, న్యూస్‌లీడర్

సావిత్రిభాయి పూలే జన్మదినంను పుర స్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను లంబసింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. లంబసింగి స్కూల్ కాంప్లెక్స్ పరిదిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు దేపూరు భాగ్యలతను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు యువి.గిరి, మహిళా కార్యదర్శి బి.కృష్ణకుమారి, ఉపాధ్యక్షులు కుడుముల వెంకటరమణ, స్థానిక హెడ్‌మాస్టార్ పనసల ప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యువి.నర్సింగరావు, పిఆర్‌జెఇ జ్యోతిబాబు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పట్టణంలోని 24వ వార్డులో శుక్రవారం వార్డు అధ్యక్షుడు కర్రి మల్లేశ్వరరావు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగపూట పేదలందరూ ఆనందంగా పండగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మల్లేశ్వరరావు

కశింకోట చేరుకున్న పోలీసుల సైకిల్‌యాత్ర

అనకాపల్లి, న్యూస్‌లీడర్: గత ఏడాది డిసెంబర్ 20వ తేదీ నుంచి డీజీ ఏపీఎస్‌పీఎఫ్ ఐపీఎస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు పోలీసులతో సైకిల్‌యాత్ర శుక్రవారం కశింకోట చేరుకుంది. వీరికి ఆర్‌ఈసీఎస్ రాజీవ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశంకర్, ఎస్ఏఎస్ గణేష్, కె.శివ, విద్యార్థిని, విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్‌పీఎఫ్ స్పెషల్ ప్రొటెక్షన్ డీఎస్పీ డీకే రాజు మాట్లాడుతూ ఈ సైకిల్‌యాత్ర వలన పిజికల్ పిట్‌నెస్, సుగర్, బీపీ వంటి వ్యాధులు రాకుండా, కాలుష్యం నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి వందమందితో ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల ఐదున శ్రీకాకుళంలో యాత్ర ముగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సుధాకర్, వి.రాము, జి.మహేష్, వంద మంది సిబ్బంది పాల్గొన్నారు.



సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఉమాశంకర్

290 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం 290 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ డివిజి.రాజు విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం నర్సీపట్నం ఎక్సైజ్ పోలీసులు, ఎస్‌టిఎఫ్‌టి ఎస్సై ఎస్.సూర్యచంద్రమురళీ ఆధ్వర్యంలో రూట్‌వాచ్ చేస్తుండగా డౌనూరు చెక్‌పోస్టు వద్ద ఏపి31టిడబ్ల్యూ 8741 ఐరన్ వ్యాన్‌లో తరలిస్తున్న 290 కేజీల గంజాయిని పట్టుకున్నామన్నారు. చలగడదుంప లోడుతో 5కేజీల చొప్పున 55 ప్యాకెట్లతో ఈ గంజాయి తరలిస్తున్నారన్నారు. లోతుగెడ్డకు చెందిన డ్రైవర్ వంతల శ్రీనును ప్రశ్నించగా లోతుగెడ్డకు చెందిన లోతుగెడ్డ సోమేష్‌కు చెందిందన్నారు. ఐరన్ వ్యాన్ ఓనరుపై కేసు నమోదు చేశామన్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.6లక్షలు ఉంటుందని చెప్పారు.



పథకాలు పేదలకు అందకుంటే.. ఆ పాపం అధికారులదే

ఎమ్మెల్యే పంచకర్ల




అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండలంలో జగన్నాధపురం, చోడపల్లి గ్రామంలో శుక్రవారం జన్మభూమి– మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా విశాఖజిల్లా తేదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల అందరి కళ్ళలో ఆనందం చూడాలని ఆరో విడత జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్రం 13 జిల్లాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం వారి సమస్యలపై తెలుసుకొని ఈ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు చేయాలని ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందరికీ అందే విధంగా ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల తెలిపారు. తెదేపా నాలుగున్నర పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలలో తెదేపాకి సాధ్యమని ఎన్టీఆర్ భరోసా చంద్రన్న పెళ్లి కానుక ఒంటరి మహిళలకు పింఛన్లు. ఆరోగ్యంగా ఉండాలని సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం సాధ్యమని అది ప్రజలు కూడా తెలుసుకున్నారని సభలో భరోసా పలికారు ఈ 6. విడత జన్మభూమి కార్యక్రమంలో మండల మొత్తం 467 కొత్త పింఛన్లు మంజూరు కాగా చోడపల్లి 30. పింఛన్లు పంపిణీ చేశారు పేద ప్రజలకు పథకాలు అందకపోతే అధికారులదే పాపం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు మాజీ తాజా సర్పంచ్ లాలం నాగేశ్వరరావు మండల ప్రత్యేక అధికారి మిల్టన్ ఎంపీడీవో బలరాముడు ఎమ్మార్వో కృష్ణమూర్తి ఇఓఆర్డి వాసుదేవరావు ఎ.ఓ. రంగాచారి ఆర్ఐలు సురేష్ రమణ పాల్గొన్నారు.

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు

మాడుగుల, న్యూస్‌లీడర్: మండల కేంద్రం మాడుగులలో శుక్రవారం ఉదయం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 62వ జన్మదిన వేడుకలు ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ పీవీజీ కుమార్, చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కొణతాల రామకృష్ణపేరిట ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో కొణతాల పేరున ఉన్న భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆర్‌సీఎం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, రొట్టెలు పంపిణీ చేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల అభిమానులు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, కోట్ని వరహాల రాజు, భీమరశెట్టి పైడియ్యానాయుడు, కనిశెట్టి నగేష్, ఏఎన్‌వీ ప్రసాద్, గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, యల్లపు రాము, చదరం శ్రీనివాసరావు, జి.సత్యనారా యణరాజు, కరణం త్రినాధరావు, సమ్మంగి జగన్, భీముని జగన్నాథరావు, జల్లి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

అనకాపల్లి టౌన్‌లో.. మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చావేదిక అధ్యక్షులు కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలను వర్తక సంఘం వెంకటస్వామినాయుడు ప్రసూతి ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘోషా ఆసుపత్రి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పెదబాబు కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని పెదబాబు ప్రారంభించి పేదలకు చీరలు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఏవీఎం ఆసుపత్రి అధ్యక్షులు బుద్ద రమణాజీ, మళ్ల జగన్నాథం కళ్యాణమండపం కన్వీనర్ దొడ్డి నూక అప్పారావు, శ్రీగౌరీ సేవా సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు (ఎస్ఎల్‌జీటీ), అనకాపల్లి వర్తక సంఘం అదనపు ఉపాధ్యక్షులు శరగడం నాగేశ్వరరావు (నాగబాబు), కోలపర్తి కన్నబాబు, యల్లపు వెంకటరమణ, దాడి విశ్వనాధం, డీవీ కృష్ణారావు, బుద్ద జగ్గారావు, దాడి నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిశోర్, చిన్ని వల్లభ నారాయణరావు, కర్రి సత్యారావు, కాంద్రేగుల చందు తదితరులు పాల్గొన్నారు. అపోలో వైద్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపులో రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని చికిత్సలు పొందారు.



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు)

వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

నాతవరం, న్యూస్‌లీడర్: మండలంలోని పికెగూడెంలో టీడీపీకి చెందిన ఇద్దరు మాజీ వార్డు సభ్యులు తమ అనుచరులతో కలిసి నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ సమక్షంలో చేరారు. టీడీపీకి చెందిన మాజీ వార్డు సభ్యులు జివిరెడ్డి వెంకటరమణ, లాలం అబ్బాయినాయుడు, పైల అప్పలనాయుడు, అల్లు మాతయ్యానాయుడు, బర్ల చినబాబు, బందేటి తాతీయ్య తమ అనుచరులతో కలిసి పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల యూత్ అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గొంప తాతతీయ్యలు పాల్గొన్నారు.

40 రోజులకు చేరిన అన్‌రాక్ నిర్వాసితుల దీక్షలు

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: అన్‌రాక్ నిర్వాసితుల సమస్యలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 40వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం దీక్ష చేపట్టిన నిర్వాసితులకు ఆ సంఘం అధ్యక్షులు, వైసిపి నాయకులు రుత్తల యర్రాపాత్రుడు పూలదండులు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రోజుల నుంచి దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నిర్వాసితులు పాల్గొన్నారు.

ఘనీభవిస్తున్న మంచు


ఆందోళన చెందుతున్న గిరిజనులు
పాఠశాలల విద్యార్థులకు వెతలు

పాడేరు, న్యూస్‌లీడర్: విశాఖ మన్యంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారి పాదాలు, పాడేరులో కనిష్టంగా 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడమే కాకుండా మంచు ఘనీభవిస్తుండడం ఆందోళనకు గురిచేస్తోంది. మరో వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, మంచు కురవడం తగ్గుముఖం పడుతుందనే ప్రచారం మన్యంవాసుల్లో మనో నిబ్బరాన్ని కలిగిస్తోంది. అయితే ఉదయం 10 గంటల వరకు ఎండ పొడచూపకపోవడంతో వృద్దులు, పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇంటి తలుపులు తెరిస్తే చల్లని పొగమంచు ఇంటిలోనికి ఆవరించి వణుకు పుట్టిస్తోంది. ఇక విద్యార్థులు ఉదయమే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండడంతో ఉన్ని వస్త్రాలు ధరించినా చిన్నారులు వణుకుతూ విద్యాసంస్థలకు హాజరవుతున్నారు. పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. 10వేల మందికి పైగా ఉన్న పాడేరు పట్టణంలోనే మంచుఇబ్బందులు ఇలా ఉంటే పాడేరు పరిసర ప్రాంతాల్లో ఈ దుస్థితి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. ఏ పొలాల్లో చూసినా నెగడు మంటలు గోచరిస్తున్నాయి. గిరిజన తండాల్లో ఇప్పటినుండే వరండాల్లో చలిమంటలు దర్శనమిస్తున్నాయి.

వయసు పైబడినవారు బయట తిరిగే పరిస్థితులు కానరావడంలేదు. ఏజెన్సీలో సికిల్ సెల్ ఎనీమియా బాధితులు ఈ మంచుకారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు బాదిత కుటుంబాలకు చెందినవారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శివరాత్రివరకు మంచు తగ్గే పరిస్థితులు కానరాని నేపథ్యంలో మరో వారం రోజులలో మంచు తెరలు తగ్గుముఖం పడతాయనే ప్రచారం మన్యవాసులలో ఆనందాతిరేఖాలు వ్యక్తమవుతుండగా పర్యాటకుల్లో నైరాశ్యం అలుముకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతానికి విశేష ఆదరణ లభించడమే కాకుండా పాడేరు వైపు పర్యాటకులు ఎక్కువ దృష్టిసారిస్తున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో 1958వ సంవత్సరం నుంచి 1968వరకు చదువుకున్న ఎస్ఎస్ఎల్‌సీ పూర్వపు విద్యార్థులు భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, భీమరశెట్టి గంగాధరరావు, వేగి మురళీ, జాగాని చంద్రరావు, ఆడారి రాజబాబు, పాలకుర్తి నారాయణరావు, జపురుల్లా ఖాన్, వర్మ వీరంతా కలిసి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న 61మంది విద్యార్థులకు మేము చదువుకున్న పాఠశాల బహుమతి అంటూ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.జగన్నాథరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గేమ్స్ ఆడుతున్న పదిమంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, ప్రముఖ న్యాయవాది శ్రీనాధు ప్రసాదరావు, జాగాని చంద్రరావులు పదిమందికి యూనిఫాంలు పంపిణీ చేశారు.



చాపరాయి వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు

దుంబ్రిగడ, న్యూస్‌లీడర్: మండల పరిధిలో ఉన్న చాపరాయి జలపాతం పర్యాటక కేంద్రంవద్ద రోజు రోజుకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా తలెత్తుతాయని పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకులు వచ్చే వాహనాలు నిలుపుదలకు సరైన ప్రదేశాలు చూపక పోవడంతో ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. చాపరాయి జలపాతం పర్యాటక కేంద్రంను ఆనుకుని వెళ్లిన అరకు పాడేరు రహదారిలో నిత్యం తిరిగే సాధారణ వాహనాలతో పాటు అదనంగా పర్యాటక వాహనాలు తోడై ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో ఈ రహదారిలో వెళ్లాలంటే గంటల తరబడి సమయం పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. సంబందిత అధికారులు ఈవిషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
శనివారం 5-1-2019

సీతంపేట, న్యూస్‌లీడర్ గిరి అనురాగ హస్తం పథకం విభిన్న ప్రతిభావంతులసంక్షేమ శాఖ ద్వారా హిరమండలం మండలం శాస్త్రాలు పేట గ్రామానికి చెందిన అన్ని గోవిందరావుకు వినికిడి యంత్రాన్ని ఐటీడీఏ పిఓ ఆనందరావుఅందజేశారు .గిరి అనురాగ్ హస్తంకింద గిరిజన విభిన్న ప్రతిభావంతులకు ఐటిడిఎలో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖ ద్వారా వీల్చైర్లు

వినికిడి యంత్రం ఆందజేత

,వినికిడి యంత్రాలను అంద చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ నరేష్ కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సావిత్రీబాయ్ పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం లో ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి అధ్యక్షతన అవయవ దాన ఉద్యమం చేపట్టారు.ముందుగా సావిత్రి బాయ్‌పూలే చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతర వక్తలు మాట్లాడుతూ ఇటువంటి అవయవదాన ఉద్యమం ఎందరో మానవతావాదులను కదిలించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెడీ లక్ష్మీనారాయణ, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్, విమ్స్ ఛీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె సత్య వరప్రసాద్, ఆఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. సుధాకర్ పాల్గొని నివాళులర్పిం చారు. సమాజంలో విశిష్ఠ సేవలు అందిస్తున్న పలు సేవాసంస్థలకు పురస్కా రాలు అందచేశారు. సావిత్రి బాయ్‌పూలే స్ఫూర్తితో 2008లో స్థాపించిన సావిత్రీబాయ్ పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్టు శరీర, అవయవదాన ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. మరణానంతరం వారి శరీరాలను వైద్య కళాశాలలకు అప్పగించడం వలన భావి వైద్య విద్యార్థులకు పూర్తిస్థాయి వైద్యులుగా వారి సేవలను అందించడానికి అవకాశముం దన్నారు. పూలే జయంతిని జాతీయ మహిళాఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.



విశిష్ఠ పురస్కారాలు: సావిత్రీబాయిపూలే విశిష్ఠ మాతృమూర్తి పురస్కారాన్ని మంధవి కళ్యాణి (పెందుర్తి), సావిత్రీబాయి పూలే జీవిత సాఫల్య పురస్కా రాలను దొడ్డి ప్రకాశరావు(పెందుర్తి), తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి (అనంతపూర్), సావిత్రిబాయిపూలే విశిష్ఠ మహిళా పురస్కారాలను డాక్టర్ తస్లేమసు ల్తాన్ (రేణిగుంట), డాక్టర్ కొత్త కృష్ణవేణి(కరీంనగర్)కు అందచేశారు,. సామాజిక సేవకై మొగ్గు చూపుతున్న టి.ప్రపూర్ణ, కె.సురేఖ (కర్నూల్), కె.కళావతి (అనకాపల్లి)లకు అందచేశారు. విశిష్ట సామాజిక సేవా పురస్కారాలను అమ్మఒడి అనాధాశ్రయం(చిత్తూరు), రాగిమానురమేష్, స్వచ్ఛంధ రక్తదా నం (కర్నూలు), విశిష్ట సేవా పురస్కారాలను అనంతపూర్‌కు చెందిన డి శాంతిమూర్తి, సలీమ్ మాలిక్‌లకు , ఉత్తమ మార్గదర్శి అవార్డ్‌ను వాకర్స్‌క్లబ్ మురళీనగర్‌చైర్మన్ కె త్రిపుర సుందరరావుకు, విశిష్ట ప్రతిభ కుటుంబం డాక్టర్ పెంటకోట రాజేష్, డాక్టర్ పెంటకోట షణ్ముఖ్, మాస్టర్ పెంటకొట చైతన్య లకు అందచేశారు. అలాగే పీస్‌వెల్ఫేర్ సొసైటీ వనస్థలిపురం, ఆశయ సేవా సమితి చీపురుపల్లి(విజయనగరం), అన్నసేవా ఫౌండేషన్(ఖమ్మం), హోప్ ఫర్‌లైఫ్ ఫౌండేషన్ (హైదరాబాద్), బ్లడ్ అండ్ ఆర్గాన్‌డోనర్స్ సొసైటీ (హైదరాబాద్), ద రే ఆఫ్ హోమ్ (హైదరాబాద్) మనసహృదయ రక్తసముదాయం డెవలప్‌మెంట్ సొసైటీ (కర్నూలు), మేముసైతం (ఆనందపురం), హెల్పింగ్ హ్యాండ్స్ (హైదరాబాద్), ఫర్‌ది పీపుల్(వరంగల్)ఎ, స్వరాజ్ ఆర్గనైజేషన్ (విశాఖ)లకు పురస్కారా లు అందచేశారు. ఈ కర్యక్రమంలో జీవదాస్ కో ఆర్డినేటర్ సిహెచ్ ఇందిర ట్రస్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లను కించపరచడం భావ్యం కాదు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ విజయకృష్ణ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర యంఎస్‌ఓలు, ఎల్‌సిఓలను కించపరస్తూ, పరుష పదజాలయం ఉపయోగించడం, స్థానిక కేబుల్ ఆపరేటర్లు, 3వతరగతి రాస్కెల్స్ అని సంబోధించడం తగదని సీమాంధ్ర కేబుల్ టివి ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విఎస్ దివాకర్ పక్కి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిఎన్ పాత్రుడు, జనరల్ సెక్రెటరీ బి పోతన్నరెడ్డి అన్నారు. అనంతరం ఆమె పోలీస్ శాఖ అధికారులతో ఇప్పటివరకు ఉన్న కేబుల్ కనెక్షన్ స్థానంలో కేబుల్ వినియోగదారులకు ఫైబర్‌గ్రిడ్ కనెక్షనుగా మార్పించాలని, మీరు కోరుతూ సాధిస్తారో, అడ్డంపడతార లేకపోతే కొడతారో గానీ ప్రతి ఆఫీసుకు, ఇంటికి ఫైబర్‌గ్రిడ్ కనెక్షన్ వేయించవలసిన బాధ్యత మీదేనని ఆదేశించారు. విద్యుత్‌శాఖ అధికారులను ఉద్దేశిస్తూ మీకు ఎంఎస్‌ఓలు, ఎల్‌సిఓల వైర్లను తొలగించమని ఆదేశించినా ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. కేబుల్ ఆపరేటర్లపై దౌర్జన్యంగా ఫేక్ క్రిమినల్ కేసులు పెట్టమని సూచిస్తున్నట్టుగా అధికారుల వ్యవహారశైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్లను, కమీషనర్లను ఉపయోగించి కేబుల్‌వ్యవస్థపై ఒత్తిడి తీసుకువచ్చి ఆఒత్తిడితో సాంప్రదాయ కనెక్షన్లను



ఫైబర్ గ్రిడ్ కనెక్షన్లుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. సీటీఓలకు టార్గెట్‌లు ఇచ్చి కనెక్షన్లను వేయించమని ఒత్తిడి తీసుకురావడం వంటి చర్యలు దుర్మార్గమన్నారు. ప్రభుత్వం పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడటాన్ని సీమాంధ్ర కేబుల్ టీవీ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ఖండిస్తోందన్నారు.

రామనారాయణంలో దీపోత్సవం

విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారా యణంలో ధనుర్మాస పూజల లో భాగంగా గోదాదేవికి ప్రత్యేక దీపోత్సవం, పూజలు చేసారు. ఉదయం దీపాలతో స్వామి వారికి గోదాదేవికి వేదమంత్రాల నడుమ దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌సి ఎస్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

బయటపడిన బీజేపీ, టీఆర్ఎస్, వైకాపా చీకటి పొత్తులు

కలిశెట్టి అప్పలనాయుడు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ ఏపీని, ఏపీ ప్రజ ల్ని వంచన చేయడంలో మోదీతో పాటుగా వైకాపా మరియు టీఆర్ఎస్ సమాన పాత్ర పోషిస్తున్నాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ స భ్యు లు కలిశెట్టి అప్పలనాయుడు తెలి పారు. ఏపీ ప్రజల్నిమోసం చేయడంలో వైకాపా నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రజల్ని మభ్య పెట్టేం దుకు వైకాపా పంచిపెట్టిన గడియా రాలతో వారి చీకటి రాజకీయాలు బయటపడ్డాయని తెలిపారు. గోడ గడియారాలపై వేసిన వైకాపా బొమ్మల్ని తొలగిస్తే టీఆర్ఎస్ పార్టీ ప్రచార చిత్రాలు కనపడడం పక్కా లాలూచీ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. కేవలం మోదీ, బీజేపీ నియంత ృత్వ పోకడల్ని ప్రశ్నించారన్న అక్కసుతోనే ఏపీ ప్రజలపై కేంద్రం కక్ష కట్టిందని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలిశెట్టి అప్పలనాయుడు

కలిశెట్టి విశ్లేషించారు. అందులో భాగంగానే ఏపీ ప్రభుత్వంపై ఎన్ని రకాల కుట్రలు చెయ్యాలో అన్నింటిని ప్రయోగిస్తున్నారని తెలిపారు. ఏపీకి, ఏపీ హక్కులకి తీవ్రంగా బంగం కలిగిస్తోన్న టీఆర్ఎస్ , బీజేపీ పార్టీలతో అంటకాగుతోన్న వైకాపా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ఏ రోజూ జగన్ పని చేయలేక పోయారని ఎత్తి చూపారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గంకల అప్పారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 13 ,14వ వార్డులలో జరిగిన 6వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్రమం 37వ వార్డు తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజక వర్గం బీజేపీ ఎమ్మెల్యే వి ష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రభుత్వం అందిస్తున్న పథ కాలను అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రూపకల్పనకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ప్రజలందరూ మద్దతు నివ్వాలని కోరారు అలాగే11 ,12వార్డుల లో జరిగిన జన్మభూమి మన ఊరు కార్యక్ర మానికి 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పా రావు, ఎంబీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు, జేసీ సృజన ఎంబీసీ చైర్మన్ కాకి గోవిందరెడ్డి, పాటు పలువురు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మహిళా ప్రతినిధులతో పవన్ భేటీ



విజయవాడ: విజయవాడలో నిర్వహించిన జనసేనపార్టీ సమీక్షా సమావేశంలో నగరానికి చెందిన మహిళా విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసిపార్టీ కార్యకలాపాలపై సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టిన పడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్, గుంటూరు వెంకటభారతి, ఉషాశ్రీ, శ్యామలాదేవి, త్రివేణి, జయనాయుడు, సరోజిని, దుర్గా, సుధా, మంతా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న షోమిక్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీహరి సంకీర్తనా సంస్థ ఆధ్వర్యంలో ఆర్కెబీచ్ సబ్‌మెరైన్ ఎదురుగా వున్న అన్నమాచార్య మండపం వద్ద కర్ణాటక గాత్రకచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ఎంవిరాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అమెరికా డల్లాస్ నివసిస్తున్న ప్రసావాంధ్రుడు ఎషోమిక్ పాల్గొని కర్ణాటక గాత్రకచేరి చేశారు. ఈ సంగీత కార్యక్రమానికి వాయిద్య సహకారం వయోలిన్ హెచ్ రామచరణ్, మృదంగం ఎం సూర్య, ప్రసాద్‌లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కనకమహాలక్ష్మి దేవాలయ మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఆధ్యాత్మిక రంగ ప్రముఖులు విశ్వనాధ



గాత్రకచేరిలో పాల్గొన్న ఎషోమిక్

రాజేశ్వరరావు విచ్చేసారు. అనంతరం షోమిక్‌ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ జె మాధవికృష్ణ, కళాభిమానులు, కళారంగ ప్రముఖులు విచ్చేసారు.

సీసీడీపీ రుణాలు

సీతంపేట, న్యూస్‌లీడర్ సీసీడీపిద్వారా ఈచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ఏపీవో లోకనాథం లోకనాథ్ ఆనందరావు అన్నారు. వీరాఘట్టం మండలం అచెపు వలసగ్రామానికి చెందిన బిద్దికి రాజేష్ కు పౌల్ట్రీ యూనిట్ను ఏర్పాటు చేయుటకు సీసీడీపీ మైక్రో ప్రోజెక్టు కింద రూ.1 లక్ష చెక్కును అందజేశారు .పౌల్ట్రీ యూనిట్ క్రమంగా నిర్వహించుకోవాలని సచించారు .ఈలక్ష రూపాయల ను పూర్తిగా ఉచి తం గా అందిస్తున్న ట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు

వేపాడ,న్యూస్‌లీడర్ : మండలంలోని పెదగుడిపాల గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తిపై మండల తహశీల్దార్ డి.వి.రమణకు గ్రామస్తులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వం భూసేకరణ జరిపి కొంత మందికి ఇళ్లస్థలాలను మంజూరు చేయగా ఇంకా కొంత స్థలం మిగిలి ఉంది. స్థలాలిచ్చిన లబ్దిదారులకుకొంత మంది ఇళ్లను నిర్మించుకోగా మరికొంత మంది స్తోమత లేక అమ్మకాలు జరిపారు. వీరిలో గొంతిన ఈశ్వరరావు పట్టాపొంది ఇల్లును నిర్మించుకోవడమే కాకుండా ప క్కనున్న పట్టాస్థలాన్ని కూడా ఆక్రమించాడు. అలాగే మరో ఇద్దరు పట్టాదారుల భూమిని కూడా కొనుగోలు చేశాడు. ఆక్రమించిన స్థలంలో షెడ్డు వేసే పనిలో ఉన్నాడు. దీనిపై గ్రామస్తులు అతనిని నిలదీయగా వారిపై తిం గబడుతున్నాడు. ఈ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి అక్కడి నుండి తొలగించి ఆ స్థలాలను ఇల్లులు లేని నిరుపేదలకు పట్టాలివ్వాలని గ్రామానికి చెందిన గండి అప్పారావుతో పాటు మరో36 మంది రాతపూర్వకంగా తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ డి.వి. రమణ మాట్లాడుతూ ప్రభుత్వం భూసేకరణ జరిపి స్థలాలను ఆక్రమించడం నేరమన్నారు. సమగ్ర విచారణ జరిపి ఆక్రమించిన స్థలాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఐటీడీఏ పీఓ ఎల్ . శివశంకర్

సీతంపేట న్యూస్ లీడర్ .ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పిఓ యల్.శివశంకర్ కోరారు.సీతంపేట మండలం టి టు కు పాయిగ్రామంలో 6వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పిఓ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలో గల అన్ని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తెలిపారు.గిరిజన విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండాపాఠశాలలో ఉండే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.రేషన్ కార్డు, పెన్షన్లు ఉండే లోపాలను స రిచేసేందుకు క ృషి చేస్తామని అన్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించే లా అవగాహన కలిగిఉండాలి అని ఆయన చెప్పారు.కొండపోడుపట్టాలను అందరికీ



జన్మభూమి సభలో మాట్లాడుతున్న పీఓ శివశంకర్

అందజేస్తామని తెలిపారు .ఈకార్యక్రమంలో యమ్ ఆర్వో అమల,ఈ ఓ ఆర్డీ రాధాక ృష్ణ, పి ఆర్ ఏ ఈ రాజు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పార్టీ ప్రచారానికే జన్మభూమి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమం నిర్వహిస్తున్న జన్మభూమి – మా ఊరు గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కన్నా. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు పేరుతో పార్టీ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కోటబొమ్మాళి మండలంలో తిలారు, చిన్న బమ్మిడి, కురుడు, రేగులపాడు పంచాయతీలలో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో తిత్లీ తుఫాను నష్టపరిహారం చెల్లింపులో వివక్ష, పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు రద్దుపైన భాదితులు నిలదీసేందుకు ప్రయత్నించగా వారికి సంబందిత అధికారులు పొడిపొడిగా సమాదానం ఇస్తూ దాటవేశారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి సందేశం, ప్రతిజ్ఞ వంటి అంశాలు చదివి వినిపించటంతో పాటు పార్టీ నాయకుల ఉపన్యాసాలతోనే మమ అనిపించారు.

ఏకో పార్కును త్వరితగతిన పూర్తి చేయాలి : పీఓ

సీతంపేట న్యూస్‌లీడర్ మన్యం ఏకో పార్కును త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ పిఓ శివశంకర్ అన్నారు. సీతంపేట పంచాయతీ పరిధిలో వున్న తురాయపువలసలో పిఓ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2.67కోట్లతో నిర్మించనున్న ఏకో పార్కు 10 బ్లాక్ లలో చేపట్టాలని కోరారు. ఈపార్కు విద్యార్థులు కు నాలెడ్జ్ సెంటర్ గా ఉపయోగ పడుతుందన్నారు. సుందర సీతంపేటలో ఇది ఒక మైలురాయి అని వివరించారు. అలాగే ఐటిడిఎ ఆవరణ లో రూ.80లక్షలు వెలుగు భవన నిర్మాణం కూడా పిఓ శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లో పూర్తి స్థాయిలో పని చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈ ఈ, ఏపీడీ,ఏఈ పలువురు అధికారులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న పీఓ శివశంకర్

పాఠశాలల్లో పాడైన మంచినీటి బోర్లు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో పలు ప్రాథమిక పాఠశాలల పరిధిలో మంచినీటి బోర్లుపాడై నెలలు గడుస్తున్నప్పటికీ వాటిని రిపేరు చేయటంలో సంబందిత అధికారులు అలక్ష్యం చూపుతున్నారు. చవితి పాడు పాఠశాల పరిధిలో బోరు పాడై ఆరు నెలలు పై బడుతున్న ప్పటికీ ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్, మండల పరిషత్‌కు పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని విద్యార్థులు ఆరోపించారు. ఈ విషయంపై మండల ఈఓపీఆర్‌డీ ఎం. రేణుకతో ప్రస్తావించగా యుద్ధప్రాతిపదికగా బోర్లు రిపేరుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే లలితకుమారి భూమిపూజ



రోడ్డు పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేస్తున్న లలితకుమారి

వేపాడ,న్యూస్‌లీడర్: మండలంలోని బొద్దాం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మగుడి నుండి అద్దూరువారి కళ్లాల వరకు సిసి రోడ్డునిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 250 మీటర్ల పొడవు, 10 అడుగుల వెడల్పుతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఉపాధి హామీపథకం నుంచి రూ.5లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోమౌళిక వసతుల కల్పనకు చర్యలుతీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, అంగన్వాడీ, పంచాయతీ భవనాలు, శ్మశాన వాటికలు, చెత్తనుండి సంపద కేంద్రాలు, రక్షిత మంచినీటి పథకాలు, త్రాగునీటి బోర్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించి పనుల నిర్వహణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారను. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద జనపరెడ్డి ఈశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

రాష్ట్ర రాజకీయాల్లో మార్పు అనివార్యం : భీశెట్టి

విజయనగరం,న్యూస్‌లీడర్ : అధికారం కోసం ప్రధాన రాజకీయ పార్టీలుదివాళాకోరు రాజకీయాలను ప్రజల ముందుకు తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రజలు వీటిని గమనించి తిరస్కరించకపోతే ప్రజల జీవితాలకు పెనుప్రమాదముందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్రంలో స్వార్ధపూరిత ప్రయోజనాలే తప్ప విధి విధానాలు లేని రాజకీయాలు నడుస్తున్నాయని ఎన్నికలంటే గెలుపులుకాదని ప్రజలజీవితాల్లో మౌళికమైన మార్పులు మాత్రమేనని జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే రాజకీయాల్లో మార్పు అనివార్యంగా కనిపిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నిలకు లోక్‌సత్తా పార్టీ సరికొత్త ఎజెండాతో ప్రజల ముందుకు వస్తుందని అన్నారు. భీశెట్టి బాబ్జీ జన్మదినం సందర్భంగా జిల్లా పార్టీ కార్యకర్తలు పుట్టినరోజు కేక్ కట్‌చేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు రాయి పద్మావతి, బగ్గం తిరుపతి రమణానందం, నాగభూ షణం, కాంద్రేగుల ప్రసాద్, గురునాధం, రాజారావు, పాపారావు, సత్యం, శ్రీనివాస్, జాన్‌సన్, రామలక్ష్మి, కాశీపతి, పద్మాకర్, అల్లం ప్రభాకర్, ధనుంజయ్,లక్ష్మి,నాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జీ

బ్రిడ్జీ మరమ్మతులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్లింపు :ఉప రవాణా కమిషనర్

విజయనగరం,న్యూస్‌లీడర్ : సీతానగరం బ్రిడ్జి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు కారణంగా చిన్న, మధ్య తరగతి వాహనాలను మాత్రమే అనుమతించడం జరిగిందని ఉప రవాణాకమిషనర్ డా.బి.శ్రీకృష్ణవేణి తెలిపారు. రాయగడ, రాయపూర్ వైపు వెళ్లే వాహనాలు రాజాపులోవ వద్దనే హైవే మీదుగా శ్రీకాకుళం వెళ్లి అక్కడ నుండి ఆముదాలవలస, పాలకొండ, వీరఘట్టం, పార్వతీపురం, విక్రమపురం మీదుగారాయగడ,రాయపూర్ వెళ్లాలని ఈమధ్య జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్డుభద్రతా సమావేశంలో నిర్ణయించడమైందని ఆమె తెలిపారు. అదే విధంగా కోరాపుట్, జైపూర్, జగదల్‌పూర్ వెళ్లాల్సిన భారీ వాహనాలను రామభద్రపురం, సాలూరు, సుంకి మీదుగా వెళ్లాలని ఆదేశాలుజారీ చేసామన్నారు. ఈ ఆదేశాలు జనవరి 4 నుండి అమలు చెయ్యడం జరుగుతుందన్నారు. సాంకేతిక నిపుణుల అంచనా ప్రకారం 15 టన్నుల మించిన బరువు గల వాహనాలు సీతానగరం బ్రిడ్జీ మీదుగా నడుపరాదన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి : కోలగట్ల

విజయనగరం,న్యూస్‌లీడర్ : అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం తక్షణమే చెల్లింపులు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్ర స్వామి డిమాండ్ చేశారు. పార్టీ ఆదేశాల మేరకు కలెక్టరేట్ వద్ద అగ్రిగోల్డ్ బాధితులకు బాసటగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి మద్దతుపలికిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తి 1182 కోట్లు ముందుగా ప్రభుత్వం బాధితులకు చెల్లించి, చనిపోయిన కుటుంబాలకు 10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ అసమర్ధవిధానాల వల్ల అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులు, ఏజెంట్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది మనోవేదతో అప్పులబాధ తాళలేక, ఆర్థికభారం మోయలేక మంచానపడి విలవిల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 260 మంది చనిపోయారని పేర్కొన్నారు. టిడిపి నేతలు అగ్రిగోల్డ్ ఆస్తులను అక్రమంగా దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆశపు వేణు, నడిపేన శ్రీను, మాగ్రోజు శ్రీను, ముద్దాడ మధు, ఎస్‌వివి రాజేష్, బంగారునాయుడు, అల్లు చాణక్య, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎఓకు వినతిపత్రం అందజేశారు.



వినతి పత్రం అందిస్తున్న కోలగట్ల

ఎలగెలగా..!!

తిరిగింది చాల్లే..



యథారీతిన చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానంలో దావోస్‌కు.. కొడుకు లోకేష్‌ను, తన కేబినెట్లోని మరో ఐదారు మంది మంత్రులను తనకు ఇష్టమైన అధికారులను ఇలా పద్నాలుగు మందిని తీసుకుని దావోస్ వెళ్లాలని అనుకున్నాడట. ఈ మేరకు ఢిల్లీకి సమాచారం ఇచ్చారు.అయితే కేంద్రం బాబు విదేశీ పర్యటనకు ఆంక్షలు పెట్టిందట. పద్నాలుగు మంది వెళ్తామని వీళ్లు అంటే.. నలుగురు వెళ్లండి, ఏడురోజుల పాటు పర్యటన అంటే నాలుగు రోజులకు కుదించుకోండి అని కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించిందట.బాబు గత నాలుగున్నరేళ్లలో ఎన్నో విదేశీ పర్యటనలు చేయగా... కేంద్రం ఆంక్షలు విధించడం మాత్రం ఇదే తొలిసారని బాబు అనుకూల మీడియా చెబుతోంది. ఇంకేముంది.. చంద్రబాబు మళ్లీ రెచ్చిపోవచ్చు. మోడీ మీద విరుచుకుపడవచ్చు.తనను ప్రశాతంగా విదేశాలకు కూడా వెళ్లనివ్వడం లేదని.. అలా మోడీ ఏపీ అభివృద్ధికి అడ్డుపడేస్తున్నాడని బాబు విరుచుకుపడే అవకాశాలున్నాయి. అసలే మోడీ జపంతోనే బాబుకు రోజు గడుస్తోంది. ఇలాంటి నేపథ్యంలో ఇలాంటి అంశం దొరికితే బాబుకు అంతకన్నా కావాల్సింది ఏముంది?యినా... కేంద్రం ఆంక్షలు సంగతేమో కానీ, ఈ ఆంక్షలే నిజం అయితే ఏపీప్రజలు కొంచెం హ్యాపీ. వీళ్ల విదేశీ పర్యటనలు ఏపీ ఖజనాపై ఎంతభారమో చెప్పనక్కర్లేదు. నాలుగున్నరేళ్లు తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో ఇలా పగ్గాలు వేసి.. ఏపీ ఖజనాపై కొంచెం భారాన్ని తగ్గించినట్టే.

బీజేపీ బ్లాక్‌మెయిలింగ్



ప్రత్యేకహోదా ఇవ్వని నేరానికి ఏపీలో బీజేపీ ఇమేజ్ పూర్తిగా డ్యామేజీ అయింది. టీడీపీ కూడా అవకాశవాద రాజకీయాల కోసం ఆ పార్టీతో తెగతెంపులు చేసుకుంది. ఇక ఏపీలో బీజేపీకి ఎమ్మెల్యే సీటు కానీ, ఎంపీ సీటు కానీ వచ్చే అవకాశమే లేదు.2014లో కాంగ్రెస్ ఎలా శవాసనం వేసిందో.. 2019లో ఏపీలో బీజేపీకి అదే సీన్ రిపీట్ అవుతుంది. అందుకే బడా నేతలంతా ఎన్నికల బరిలో నిలిచేందుకు జంకుతున్నారు. అయితే చోటా నేతలు మాత్రం ఈ వాతావరణంతో పండగ చేసుకుంటున్నారు. సీట్ల కోసం కుమ్ములాడుకుంటున్నారు. వీరి ఆవేశం వెనక అర్థం వేరే ఉంది.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో త్రిముఖపోరు తథ్యం అనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇలాంటి టైమ్ లో నాలుగో కృష్ణుడిలా బీజేపీ అభ్యర్థి బరిలో నిలబడతాడు. తాను గెలవకపోయినా ఓట్లు చీల్చుతానంటూ గెలుపుపై ధీమా ఉన్న అభ్యర్థిని భయపెడతాడు. చివరికి తృణమో పణమో తీసుకుని ప్రచారం చేయకుండా లొంగిపోతాడు. పోలింగ్ రోజు తన ఏజెంట్లని కూడా అమ్మేసుకుని లోపాయికారీగా సాయపడతాడు.తెలంగాణ ఎన్నికల్లో ఇలాంటి సన్నివేశాలు కోకొల్లలు. రెబల్స్ చాలామంది ఇలా డబ్బులు తీసుకుని సరెండర్ అయిపోయారు. అక్కడ ఇండిపెండెంట్లు బ్లాక్ మెయిలింగ్ కి దిగితే, ఏపీలో ఏకంగా బీజేపీ అభ్యర్థులే బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరతీస్తున్నారు. ముఖ్యంగా మంత్రుల నియోజకవర్గాల్లో ఇలాంటి రాజకీయ కుతంత్రాలు నడుస్తున్నాయని సమాచారం.

ఎవరి తాత సొమ్ము



సబ్బం హరి. విశాఖపట్నం మాజీ మేయర్. అనకాపల్లి లోక్ సభ మాజీ సభ్యుడు. గడచిన నాలుగు సంవత్సరాలుగా ఏ రాజకీయ పార్టీలోనూ చేరకుండా మిన్నకున్నారు. అయితే ఈ నాలుగున్నరేళ్లలోనూ తనకు అవసరం కలిగినప్పుడల్లా ఏదో పార్టీకి అనుకూలంగానో - వ్యతిరేకంగానో విలేకరుల సమావేశం పెట్టి నేను ఉన్నాను అని విశాఖపట్నం ప్రజలకు గుర్తు చేస్తున్నారు. ఇంట్లో కూర్చుని ఆ పార్టీ అలాగ... ఈ పార్టీ ఇలాగ అంటూ అంచనాలు - విశ్లేషణలు మాత్రం విరివిగా చేస్తున్నారని రాజకీయ పండితులు అంటున్నారు. తాజావ సబ్బం మోడీపై కామెంట్ చేశారు. ఏపీకి ఇస్తున్న నిధులు నీ తాతాగారి సొమ్మా? బాబు గారి సొమ్మా? అని వ్యాఖ్యానించారు. బాగానే ఉంది కానీ హరి కథ గానీ నేను వేసిన రోడ్లపై నడుస్తున్నారు! నేనిచ్చిన ఫించన్‌పై బతుకుతున్నారు..! నేను ఇచ్చిన రేషన్ తింటున్నారు ఇలా రోజు సీఎం చంద్రబాబు నేను..నేను..అంటారు కదా..అది ఆయన తాత గారి సొమ్మా..నాన్నగారి సొమ్మా.. హెరిటేజ్‌లో సొమ్మా అని సబ్బం ఓ సారీ అడగేరేం?

ఆ..నలుగురు

ఈ ఎంపీలకు టిక్కెట్టు దక్కవా?


(ప్రత్యేక ప్రతినిధి)

తెలుగుదేశం లోక్ సభ సభ్యులలో ఐదారుగురిపై చంద్రబాబు నాయుడు ఆగ్రహంగా ఉన్నారని తెలుస్తోంది. వీరిలో తిరుపతి ఎంపీ శివప్రసాద్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. తన కుమార్తె విషయంలో శివప్రసాద్ తెలుగుదేశం పార్టీని - ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్రంగా విమర్శించారు. లోక్ సభలో ప్రత్యేక హోదా అంశంపై పగటి వేషదారులలా రోజుకో వేషం వేసుకుని వచ్చిన శివప్రసాద్ తన ఇమేజీని పెంచుకున్నారేమో కాని పార్టీకి ఉపయోగపడలేదన్నది చంద్రబాబు ఉద్దేశ్యంగా చెబుతున్నారు. దీంతో శివప్రసాద్ కు రానున్న ఎన్నికలలో టిక్కెట్టు దక్కె అవకాశాలు తక్కువే అంటున్నారు. అనంతపురం జిల్లా హిందూపురం లోక్ సభ సభ్యుడు నిమ్మల కిష్టప్ప కూడా అధిష్టానం దగ్గర వ్యతిరేకతను మూటకట్టుకున్నారంటున్నారు. ఈ నాలుగున్నారేళ్లలో ఆయన పనితీరు ఏమాత్రం బాగోలేదని అంతరంగిక సర్వేలలో వెల్లడైనట్టు చెబుతున్నారు. మరోవైపు తన వియ్యంకుడు హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలక్రిష్ణను లోక్ సభకు పంపాలని చంద్రబాబు ఆలోచన. దీంతో నిమ్మల కిష్టప్పకు ఎంపీ టిక్కెట్టు దక్కే అవకాశాలు లేవంటున్నారు.

అలాగే అనంతపురం లోక్ సభ సభ్యుడు జేసీ దివాకర్ రెడ్డి వ్యవహార శైలిపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారు. జేసీ దివాకర్ రెడ్డికి వ్యతిరేకంగా జిల్లాలో ప్రజాప్రతినిధులు - నాయకులు ఆగ్రహంగా ఉన్నారు. దీంతో ఆయనకు టిక్కెట్టు దక్కే అవకాశం లేదంటున్నారు. విజయవాడ లోక్ సభ సభ్యుడు కేశినేని నానికి కూడా టిక్కెట్టు దక్కే అవకాశాలు లేవంటున్నారు. విజయవాడ రవాణ శాఖ అధికారులతో కేశినేని నాని వ్యవహరిస్తున్న తీరు పార్టీకి నష్టం తెచ్చింది. దీంతో ఆయనకు టిక్కెట్టు దక్కె అవకాశం లేదంటున్నారు. మొత్తానికి తెలుగుదేశం పార్టీ నుంచి లోక్ సభకు ఈసారి కొత్త ముఖాలే ఎక్కువగా కనిపిస్తాయని ప్రచారం జరుగుతోంది.




నిమ్మల కిష్టప్ప



శివ ప్రసాద్



కేశినేని



దివాకర్

బాబుకు మోదీ ఫోబియా

జీవీఎల్ ఎద్దేవా



అమరావతి: కేంద్రం ఇచ్చిన నిధులతోనే ఏపీలో డెవలప్‌మెంట్ జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు మోదీపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.చంద్రబాబుకు మోదీ ఫోబియా పట్టుకుందని బీజేపీ ఎంపీ జీవీఎల్ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీల్లో చంద్రబాబు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారుఅన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం ఇచ్చిన నిధులతో జరిగిన డెవలప్‌మెంట్ అంతా తమ క్రెడిటేనని చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు బీజేపీ రాజ్య సభ ఎంపీ జీవీఎల్ సరసింహరావు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రధాని మోదీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు మోదీ ఫోబియా పట్టుకుందన్నారు. రాష్ట్రం కోసం తామేదో చేసేస్తున్నామని ప్రజలను నమ్మించడానికే టీడీపీ ఎంపీలు లోక్‌సభలో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు.. వాటిలో ఒక్కటైనా నెరవేర్చారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం అన్ని రాష్ట్రాల కంటే ఏపీకే ఎక్కువ నిధులిస్తోంది.. అయినా సరే కేంద్రం చిన్నచూపు చూస్తోందని టీడీపీ నేతలు విమర్శించడం సిగ్గుచేటని జీవీఎల్ మండిపడ్డారు. నరేగాలో వెస్ట్ బెంగాల్, తమిళనాడు కంటే ఏపీకే ఎక్కువ నిధులిచ్చిన విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. కూర్చున్న కొమ్మనే నరుక్కున్న చరిత్ర చంద్రబాబుది అని విమర్శించారు. టీడీపీ నేతలు రోజుకో స్క్రిప్టు రాసుకుని దాన్ని ఫాలో అవ్వడం తప్ప ప్రజలకు పనికొచ్చే పని ఒక్కటి కూడా చేయడం లేదన్నారు. వారిది ఆరాటమే తప్ప పోరాటం కాదన్నారు. దేశంలో ఎక్కువ అవినీతి ఏపీలోనే జరుగుతోందని, దాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు కేంద్రంపై నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. అవినీతి, ప్రచార ఆర్భాటం తప్ప చంద్రబాబు సర్కారు ప్రజలకు చేసిందేమీ లేదని జీవీఎల్ ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో హైకోర్టు కోసం రెండతస్తుల భవనం కూడా కట్టలేని చంద్రబాబు.. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మిస్తాననడం సిల్లీగా ఉందన్నారు.

రెండువేలు ప్రింటింగ్ ఆగింది



దేశ పురోగతిని మలుపులు తిప్పే పరిణామం అయిన నోట్ల రద్దు తర్వాత చలామణిలోకి వచ్చిన రూ.2000 నోట్లకు సంబంధించి కేంద్రం సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నోట్ల ప్రింటింగ్ ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(%ష్ట్రబౌ%) ఆపేసినట్లు సమాచారం. ఔను. జారీ చేసిన రెండేళ్లకే రూ.2000 నోటు ప్రింటింగ్ ను కేంద్ర ప్రభుత్వం ఆపేసింది. ద ప్రింట్ కథనం ప్రకారం కేంద్ర సర్కార్ రూ.2000 నోట్ల ముద్రణను నిలిపేసింది.నవంబర్ 2016లో పెద్దనోట్ల రద్దు తర్వాత రూ.2000 నోట్లను ప్రవేశపెట్టారు. పెద్దనోట్ల రద్దు కారణంగా నగదు కష్టాలను తీర్చేందుకు పెద్ద నోటును మార్కెట్లోకి వదిలారు. కానీ మార్కెట్లోకి వచ్చిన రెండేళ్లకే రూ.2000 నోటు ముద్రణను ఆపేయడం జరిగింది. ఈ నోటుని ప్రవేశపెట్టడంపై మోడీ సర్కార్ ఎన్నో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. కేంద్రం రూ.2000 పెద్ద నోటును లాంచ్ చేయడాన్ని ప్రతిపక్షాలతో పాటు ఆర్థిక నిపుణులు - విశ్లేషకులు సైతం తీవ్రంగా విమర్శించారు.

వైద్యసేవల నిలుపుదలపై సమాధానమివ్వాలి

మంత్రులను, ఎమ్మెల్యేలను డిమాండ్ చేసిన భీశెట్టి



విజయనగరం : రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో ఎన్టీఆర్‌వైద్య సేవలను ఎందుకు నిలిపివేసార పేదరోగులను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారో ప్రజలకు మంత్రులు ఎమ్మెల్యేలు సమాధానమివ్వాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్య శాఖామంత్రి ఫరూఖ్ చిత్తశుద్ధిలేని ప్రకటనలు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెట్టారన్నారు. విజయనగరం జిల్లాలో 19 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను అమలుచేస్తున్నామని వీటిలో 15 ప్రైవేట్ కాగా నాలుగు ప్రభుత్వ ఆసుపత్రులున్నాయన్నారు. ప్రభుత్వం పదికోట్లకు పైగాబకాయిలు నేటికీ చెల్లించలేదని రాష్ట్రంలో 700కోట్లకు పైగా బకాయిలు ఉండిపోయాయన్నారు. అత్యవసరంగా వైద్యం అందిచాల్సిన రోగులకు వైద్యం అందక తీరని అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనవసర ప్రకటనలు చేయకుండా సమస్యను పరిష్కరించాలని ఆయన హితవు పలికారు.

వాస్తవాలు తెలుసుకోండి : ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు సభలు ఎక్కడికక్కడే రసాభాసగా మారిపోతున్నాయని టీడీపీ నేతలకు సమావేశాలు, ప్రచార కార్యక్రమంలా మారిపోయిందని విమర్శించారు. ప్రతిపల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజల వాస్తవల సమస్యలు తెలుసుకుని నాయకులు సభలు నిర్వహించి ఉంటే ప్రజలకు మంచి జరిగి ఉండేదన్నారు. జన్మభూమి సభలవలన ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని, అడుగుఅడుగునా ప్రజలు అందుకే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీనాయకులు మొల్లేటి చిన్నారావు, రాజారావు, పిఎల్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయం

ఈ నెలలోనే సూపర్ బ్లడ్ వోల్ఫ్ మూన్..



న్యూయార్క్: గతేడాది జనవరి లోనే మనం సూపర్ బ్లూ బ్లడ్ మూన్‌ను చూశాం. అత్యంత అరుదుగా కనిపించే చంద్రగ్రహణం అది. ఇక ఈ ఏడాది జనవరిలో అలాంటిదే మరో చంద్ర గ్రహణం ఏర్పడబోతున్నది. ఈ నెల 20, 21న (ఆయా దేశాల టైమ్ జోన్స్ ప్రకారం) ఈ అరుదైన చంద్రగ్రహణం కనువిందు చేయనుంది. దీనికి సైంటిస్టులు సూపర్ బ్లడ్ వోల్ఫ్ మూన్ అని పేరు పెట్టారు. ఇది మూడు ఈవెంట్ల కలయిక. చంద్రగ్రహణం, సూపర్ బ్లడ్ మూన్, వోల్ఫ్ మూన్ కలిస్తే ఈ అరుదైన సూపర్ బ్లడ్ వోల్ఫ్ మూన్ ఏర్పడుతుంది. అయితే ఈ అరుదైన సంపూర్ణ గ్రహణాన్ని భారత్‌తోపాటు ఆసియాలోని ప్రజలు పూర్తిగా చూసే అవకాశం లేదు. అమెరికా, యూరప్, ఆఫ్రికా ప్రజలకు ఇది పూర్తిగా కనిపిస్తుంది. నేషనల్ జాగ్రఫిక్ ప్రకారం భారత కాలమానం ప్రకారం జనవరి 21 ఉదయం 10:11 గంటలకు సంపూర్ణ చంద్రగ్రహణం మొదలవు తుంది.62 నిమిషాల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. పూర్తి ప్రక్రియకు 3 గంటల 50 నిమిషాల సమయం పడుతుంది.

సూపర్ బ్లడ్ వోల్ఫ్ మూన్ అంటే...


సాధారణంగా చంద్రుడు భూమికి దగ్గరగా వస్తే పెద్ద సైజులో కనిపిస్తాడు. దీనినే మనం సూపర్ మూన్ అంటాం. బ్లడ్ మూన్ విషయానికి వస్తే.. సంపూర్ణ చంద్రగ్రహణ సమయంలో సూర్య కిరణాలు భూవాతావరణం నుంచి వెళ్లి చంద్రుడిపై పడినప్పుడు ఎక్కువ తరంగదైర్ఘ్యం ఉన్న ఎరుపు రంగు ప్రధానంగా మనకు కనిపిస్తుంది. అందువల్ల చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు. ఇక ఈ వోల్ఫ్ మూన్ అంటే ఏంటంటే.. శీతాకాలంలో కనిపించే పౌర్ణమి చంద్రుడికి ముద్దు పేరు. అమెరికన్ గిరిజనులు ఈ పేరు పెట్టారు. ఇలా జనవరి 21న కనిపించే చంద్రుడిని సూపర్ బ్లడ్ వోల్ఫ్ మూన్‌గా పిలుస్తున్నారు.

అంతరిక్ష పరిశోధనల్లో చైనా సరికొత్త చరిత్ర !



బీజింగ్: అంతరిక్ష పరిశోధనల్లో చైనా సరికొత్త చరిత్ర సృష్టించింది. మన కంటికి కనిపించని చంద్రుని అవతలివైపు ఏముంది? ఇంతవరకూ చీకట్లో ఉన్న ఆ భాగానికి ఎవరూ చేరుకోలేదు. మానవ చరిత్రలో తొలి సారిగా చైనా, చంద్రుడికి అవతలివైపునకు చేరుకున్న ఘనతను దక్కించుకుంది. 'చాంగె-4' పేరిట ప్రయోగించిన ల్యూనార్ రోవర్ సురక్షితంగా చందమామకు అవతలివైపున గురువారం విజయవంతంగా దిగిందని ఆ దేశ అధికార మీడియా ప్రకటించింది. చైనా పంపించిన 'చాంగె-4' ల్యూనార్ రోవర్ జాబిలి వెనుక వైపు దిగిన తొలి వ్యోమనౌకగా చరిత్ర సృష్టించింది. డిసెంబరు 8న చైనా ఈ వ్యోమనౌకను ప్రయోగించగా గురువారం అది విజయవంతంగా లక్ష్యాన్ని చేరుకుంది. ఇప్పటి వరకు చంద్రుడి అవతలి వైపు ప్రాంతానికి అమెరికా, రష్యా సహా ఎవరూ వెళ్లలేదు. అలాంటి చోట చైనా అడుగుపెట్టి గొప్ప విజయం సాధించింది. 'చాంగె-4' చంద్రుడి మీద దిగి ఫొటోలు పంపినట్టు చైనా వెల్లడించింది. చాంగె-4లో ల్యాండర్, రోవర్ ఉన్నట్టు తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 10.26 సమయానికి వ్యోమనౌక చంద్రుడిపై నిర్దేశిత ప్రాంతంలో దిగిందని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. వ్యోమనౌకను లాంగ్ మార్చ్-3బీ రాకెట్ ద్వారా డిసెంబరు 8న నింగిలోకి పంపింది. చంద్రుడిపై దిగిన రోవర్ దానిలోని ఓ మానిటర్ కెమెరా నుంచి అది దిగిన ప్రదేశాన్ని ఫొటో తీసి పంపించింది. చంద్రుడి వెనుక వైపున తొలి ఫొటో ఇది. ఈ ఫొటోను చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రచురించింది.

సిరియాపై ట్రంప్ ప్రకటనలో ఆంతర్యం?



వాషింగ్టన్ : సిరియా నుంచి 2 వేలమంది అమెరికా సైనిక సిబ్బందిని ఉపసంహరిస్తామని డిసెంబరు 19న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అలాగే అఫ్ఘనిస్తాన్ నుండి 7వేలమంది సైనికులను కూడా తొలగిస్తామని ప్రకటించారు. అయితే ఈ రెండు నిర్ణయాల వెనుక ట్రంప్ ఆలోచన,ప్రణాళిక ఏమిటన్నది స్పష్టంగా తెలియరానప్పటికీ ఈ నిర్ణయాలు ట్రంప్ ప్రభుత్వంలో కొత్త అనిశ్చితిని తెచ్చిపెట్టాయి. ఈ నిర్ణయాలకు నిరసనగా రక్షణ మంత్రి జిమ్ మాటిస్ డిసెంబరు 20న రాజీనామా చేశారు. ఒకపక్క ముల్లర్ దర్యాప్తు పూర్తి కావస్తుండడం, మరోపక్క నవంబరు ఎన్నికల్లో రిపబ్లికన్ల ఓటమి ఈ నేపథ్యంలో ట్రంప్ మరింతగా ఏకాకి అవుతున్నారు. ఈ పరిణామాలు ట్రంప్ అధ్యక్ష హయాంలో దేశాన్ని మరింత ప్రమాదకరమైన స్థితికి తీసుకుపోతున్నాయి.. సిరియాలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ ఓడిపోయినందున బలగాల ఉపసంహరణను ట్రంప్ సమర్థించుకుంటున్నారు. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం దీన్ని భిన్నంగా చూస్తున్నారు. ట్రంప్ అర్ధంతరంగా వ్యవహరించిన తీరు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది, ఆందోళనలను కలిగిస్తోందని వారు భావిస్తున్నారు. బలగాల ఉపసంహరణను శాంతి సంస్థలు, గ్రూపులు స్వాగతిస్తున్నాయి. యుద్ధ వ్యతిరేక ప్రముఖుల సంఘాలు కూడా హర్షం వెలిబుచ్చాయి. సిరియాలో అమెరికా బలగాలు ఉండడం అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనే అని ఈ సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. అసద్ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నంలో భాగమే ఈ బలగాల మోహరింపు అని విమర్శి స్తున్నాయి. ఇరాన్‌పై దాడి మాదిరిగా సిరియాపై కూడా దాడి చేయడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నాడని ఆరోపించాయి.

రైతు సేవకుల కంట్లో సహ'కారం'



కొత్తకోట సహకార సంఘం

రావికమతం, న్యూస్‌లీడర్:

క్షేత్ర స్థాయిలో సేవలో ఉండే సహకార ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కారు. తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నోచుకోకపోవడంతో గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో సంఘాలు మూతపడటంతో రుణాలు, ఎరువులు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధీనంలో 29 బ్రాంచిల పరిధిలో గల 98 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 283 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరి ద్వారా రైతులకు వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు అందజేస్తున్నారు. జిల్లాలో ఉన్న 98 సంఘాలలో లాభాల్లో ఉన్న 20 పిఏసిఎస్‌లు మినహా మిగతా చోట్ల పని చేసే సిబ్బందికి గత ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది అర్ధాకలితో అలమటిస్తున్నారు. గ్రామస్థాయిలో రైతులకు సేవలు అందించే పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలపై సర్కారు చిన్న చూపు చూస్తుంది. వారికి పిఆర్‌సి అమలు చేయకపోగా నెలల తరబడి జీతాలు చెల్లించలేదు. తమ సమస్యలు నెరవేర్చాలని గత కొన్నేళ్లుగా మొరపెట్టుకొంటున్నా ప్రభుత్వం దిగిరాకపోవడంతో గత నెల 17వ తేదీ నుంచి ఉద్యోగులు, సమ్మెబాట పట్టారు. రావికమతం బ్రాంచి పరిధిలో రావికమతం, చినపాచిల, తురకపూడి, పొట్టిదొరపాలెం, మేడివాడ, కొత్తకోటసంఘాల ద్వారా రైతులకు రూ.21.75 కోట్లు రుణాలు అందించారు. వీటిలో ఈ నెలలోనే 1.25 కోట్లు రుణాలు ఆయా సంఘాలకు రైతులు చెల్లించాల్సి ఉంది. రుణాలు చెల్లించేందుకు రైతులు సిద్దంగా ఉన్నా ఉద్యోగుల సమ్మెతో రుణాలు చెల్లించే పరిస్థితి లేదు. దీంతో ప్రభుత్వం అందించే వడ్డి రాయితీ నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా జీతాల కోసం పోరాడుతున్నా ప్రభుత్వం నీరుగారుస్తుందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2004కు ముందు సహకార రంగాన్ని నిర్వీర్యం చేసిన చంద్రబాబు 2014లో మరలా అధికారం చేపట్టాక సహకార రంగంపై పూర్తి నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుండంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కారు

సమ్మెలో సహకార ఉద్యోగులు...స్పందించని ప్రభుత్వం

రుణాలు, ఎరువులు అందక రైతులు ఇబ్బందులు

ఏర్పాటు కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఆదరణ లేకపోవడంతో ప్రతీ నెల జీతాలు చెల్లించలేని స్థితిలో సంఘాలు ఉన్నాయి. గతంలో వచ్చిన వడ్డిలో 2శాతం జీతాల కింద అందించేవారని, ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఆ నిబంధనను సడలించటంతో ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. 2008వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కూడా అలాగే ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

అందని రుణాలు.. ఆందోళనలో రైతులు:

ప్రస్తుతం ఖరీఫ్ ముగిసి, రబీ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయానికి అవసరమైన రుణాలు అందించాల్సి ఉంది. ఉద్యోగుల సమ్మెతో రుణాలు అందే పరిస్థితి లేదు. ప్రస్తుతం రుణాలు చెల్లించాలన్నా వీలు కాని పరిస్థితి నెలకొంది. వరి కోతలు కావడంతో ఆయా ప్రాంతల్లో అపరాలు, నువ్వులు సాగుకు కావల్సిన ఎరువులు సంఘాల ద్వారా పొందాల్సి ఉంది. సంఘాలకు తాళం పడటంతో రైతులు ఒకింత ఇక్కట్లు పడుతున్నారు. చెరకు తోటలు బెల్లం తయారీకి, ఫ్యాక్టరీలకు పంపేందుకు కావల్సిన పెట్టుబడుల కోసం రుణాలు అందటం లేదు. సిబ్బంది సమ్మెతో సహకార సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అవకాశం లేకపోవడంతో బయట దళారులు దోచుకుంటారనే భయం రైతుల్లో నెలకొంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

చంద్రబాబు ప్రభుత్వం అంతే



ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడు ఒకేలా వ్యవహరిస్తుంది. సిబ్బంది అర్ధాకలితో ఎలా పని చేస్తారు.

గుమ్ముడు సత్యదేవ,
మాజీ డిసిసిబి డైరెక్టర్

2శాతం వడ్డిలో జీతాలు చెల్లించాలి



లాభనష్టాలతో సంబంధం లేకుండా సంఘానికి వచ్చే వడ్డి నుంచి 2శాతం జీతాలకు చెల్లించాలి. సంఘాలకు వచ్చే వడ్డి కంటే డిసిసిబిలో అధికంగా వడ్డిలు తీసుకుం టుండటంతో ఈ పరిస్థితి తలెత్తింది.

గుర్రాల రఘు,
జిల్లా యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబరు,

పండుగ పూట పస్తులే



గత 8 నెలలుగా జీతాలు అందక పోవడంతో పండుగ పూట పస్తులుండాల్సి వస్తుంది. వెంటనే సమస్యలు పరిష్క రించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి.

సాసుబిల్లి వెంకటసత్యనారాయణమూర్తి,
పిఏసిఎస్, సిఇఒ, చినపాచిల

డిమాండ్లు తీర్చండి



సంఘం ఉద్యోగులు డిమాండ్లు తీర్చాలి, సంఘాలు మూతపడటంతో ఎరువులు, రుణాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

గూడెపు దేముళ్లు,
దొండపూడి,


మహిళలకు చీరల పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీగాయత్రీ వెల్ఫేర్ అసోసియేషన్-ప్రకృతి చికిత్సాలయం సంయుక్త ఆధ్వర్యంలో మహారాణిపేట ప్రకృతి చికిత్సాలయంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, రూపాకుల విశాలాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి జేయాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. గౌరవఅతిధి డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతినూతన ఆంగ్ల సంవత్సరం రోజున మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారిణి శిష్టా శ్రీలక్ష్మి, ఎస్. మహేష్, దుతి నగర బీజేపీ ఉపాధ్యక్షుడు ఆర్. రవికుమార్ ఇల్లపు శ్రీను, చాతుర్య రాజా – మంగ రమణ, కొండమ్మ, దేవి, ఎం.దేవిశ్రీ, శాంతి సత్యశ్రీనివాస్, ఎం.సత్యం, మెలోడి జీలకర్ర రమణై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మార్గశిర మహలక్ష్మీకి శుభ'మంగళం'



గాజుల అలంకరణలో శ్రీనూకాంబిక అమ్మవారు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలో శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు శ్రీనూకాంబిక అమ్మవారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ మాజీ ఛైర్మన్ కొణతాల వెంకటరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్ర తెలిపారు. శుక్రవారం ఉదయం 6.30గంటలకు జెమి పూజ, పాలాభిషేకం, 11.40గంటలకు నిముషాలకు అమ్మవారికి మహానైవేద్యం కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 4గంటలకు శెనగలు నైవేద్యం, 6గంటలకు పారాయణం, ఏడు గంటలకు సహస్రదీపాలంకరణ సేవ, 8గంటలకు అమ్మవారికి మహానైవేద్యం నిర్వహించబడునని తెలిపారు.



హోరా హోరీగా జర్నలిస్టుల క్రీడలు

పోర్టు గ్రౌండ్స్‌లో విస్జ, రైల్వే గ్రౌండ్‌లో విజెఎఫ్‌బి విజయ కేతనం

విశాఖపట్నం, వైజాగ్ జర్నలిస్టు ఫోరం సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతుంది. శుక్రవారం ఉదయం పోర్టు స్టేడియంలో సాక్షి, విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (విజ్జా) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విస్జ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సాక్షి జట్టు 18 ఓవర్లలో 131 పరుగులు సాధించింది. అయితే తదుపరి బ్యాటింగ్‌కి దిగిన విస్జ సునాయసంగా విజయం సాధించింది. విస్జలో సుమిత్, పోలిరాజు బ్యాటింగ్‌లో మంచి ప్రతిభ కనభరిచారు. రైల్వే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో విజెఎఫ్ బి జట్టు విజయకేతనం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన మీడియా జర్నలిస్టు బి జట్టు 121 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన విజెఎఫ్ బి విజయం సాధించింది. ఆయా మ్యాచ్‌లను వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్ దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయిక్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్‌బాబు, సాంభశివరావు, నరసింహారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రాజుగారికి బాలయ్య ఛాన్స్ ఇచ్చేనా?

'పటాస్' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన దర్శకుడు అనీల్ రావిపూడి. కళ్యాణ్ రామ్ కు చాలా కాలంకు ఒక సక్సెస్ ను ఇచ్చిన అనీల్ రావిపూడి ఒక్కసారిగా ఫేమస్ అయ్యాడు. ఆ సమయంలోనే అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు బాలకృష్ణ ఓకే చెప్పాడు అంటూ వార్తలు వచ్చాయి. బాలకృష్ణ వందవ సినిమాకు అనీల్ రావిపూడి దర్శకత్వం వహించబోతున్నట్లుగా కూడా పుకార్లు షికార్లు చేశాయి. అయితే వందవ సినిమాను క్రిష్ దర్శకత్వంలో బాలయ్య చేశాడు. బాలయ్య వందవ సినిమాతో బిజీ అయిన సమయంలోనే అనీల్ రావిపూడి ఇతర సినిమాలతో వరుసగా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఎట్టకేలకు వీరిద్దరి కాంబోలో మూవీ పట్టాలెక్కే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం బాలయ్య 'ఎన్టీఆర్' చిత్రం పనుల్లో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్ రెండు పార్ట్ లు కూడా విడుదలైన తర్వాత బాలయ్య తదుపరి చిత్రాన్ని అనీల్ రావిపూడి దర్శకత్వంలో చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. తాజాగా 'ఎఫ్ 2' చిత్రంను తెరకెక్కించి ఆ సినిమా విడుదల పనుల్లో అనీల్ బిజీగా ఉన్నాడు. ఆ తర్వాత బాలయ్యతో మూవీ ఉంటుందని తెలుస్తోంది. గతంలో బాలయ్య వద్దకు అనీల్ రావిపూడిని దిల్ రాజు తీసుకు వెళ్లాడు. అప్పట్లో వీరిద్దరి కాంబో మూవీ ఓకే అయితే దిల్ రాజు ఆ సినిమాను నిర్మించేవాడు. కాని అప్పుడు అది పట్టాలెక్కలేదు. ఇప్పుడు అనీల్ రావిపూడికి బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దాంతో దిల్ రాజు నిర్మాణంలోనే ఆ సినిమాను చేయాలని దర్శకుడు అనీల్ భావిస్తున్నాడట. కాని బాలయ్య మాత్రం తన ఎన్ బి కే ప్రొడక్షన్స్ లోనే ఇకపై తాను చేసే సినిమాలన్నీ నిర్మించాలని భావిస్తున్నాడట. ఈ నేపథ్యంలో దిల్ రాజుకు బాలయ్య ఛాన్స్ ఇచ్చేనా లేదా అనే విషయంపై చర్చ జరుగుతోంది. దిల్ రాజుతో కలిసి బాలయ్య ఈ సినిమాను నిర్మించే అవకాశాలు కూడా లేక పోలేదు. ఈ విషయమై క్లారిటీ రావాలి అంటే మరో రెండు మూడు నెలలు వెయిట్ చేయాల్సిందే.



ఈసారి సంక్రాంతికి బన్నీ అక్కడే

సంక్రాంతి అంటే, వెస్ట్ గోదావరి, కోడిపందాలు ఎక్స్‌ట్రా.. ఎక్స్‌ట్రా.. గోదావరి జిల్లాలో సంక్రాంతి సంబరాలు చూసి తీరాల్సిందే. బహుశా అందుకే కావచ్చు, అల్లుఅర్జున్ ఈసారి సంక్రాంతికి ఛలో పాలకొల్లు అంటున్నట్లు తెలుస్తోంది. పాలకొల్లు అంటే అల్లువారి స్వంత ఊరు.మెగా ఫ్యామిలీ మూలాలే వెస్ట్ గోదావరిలో వున్నాయి. అందుకే ఈసారి సంక్రాంతికి బన్నీ తన ఫ్యామిలీ మెంబర్ల తో పాలకొల్లు వెళ్తున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. మామూలుగానే గోదావరి జిల్లాల కుర్రకారు సంక్రాంతికి భీమవరం, నరసాపుర, పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో వాలిపోతారు. అలాంటిది ఈసారి బన్నీ కూడా అక్కడే వుంటున్నాడని తెలిస్తే మరీ రెడీ అయిపోతారేమో? ప్రస్తుతం బన్నీ ఖాళీగా వున్నాడు. దర్శకుడు త్రివిక్రమ్ స్క్రిప్ట్ తయారీలో బిజీగా వున్నారు. అది రెడీ అయితే సినిమా సెట్ మీదకు వెళ్లాలి. స్క్రిప్ట్ రెడీ అయ్యాక కానీ స్టార్ట్ కాస్ట్, టెక్నికల్ కాస్ట్ ఫైనల్ కావు. అంతవరకు బన్నీ హ్యాపీగా విదేశాలు, స్వదేశం చుట్టేయడమే పని.



తను

ఎన్ని సినిమాలు చేసినా నెట్ ఫ్లిక్స్‌లో చేసిన లస్ట్ స్టోరీస్ తనకు వెరీ వెరీ స్పెషల్ అంటోంది హీరోయిన్ కైరా అద్వానీ. వినయ విధేయ రామ ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో మాట్లాడిన ఈ ముద్దుగుమ్మ, తనకు క్రేజ్ రావడానికి లస్ట్ స్టోరీసే కారణం అంటోంది. "హీరోయిన్ అన్నీ చేయాలి కదా. కరణ్ జోహార్ దర్శకత్వంలో లస్ట్ స్టోరీస్ అనగానే ఒప్పుకున్నాను. నాకు ఎక్కువ గుర్తింపు తెచ్చింది ఆ సిరీస్. అందులో నా ఎక్స్ ప్రెషన్స్ బాగున్నాయని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. మరీ ముఖ్యంగా లస్ట్ స్టోరీస్ తో నాకు ఫిమేల్ ఫాలోయింగ్ పెరగడం ఆనందంగా ఉంది." పెళ్లయినా సెక్స్ సుఖాన్ని పూర్తిగా ఆస్వాదించలేని ఓ సాధారణ గృహిణి పాత్రలో లస్ట్ స్టోరీస్ లో కనిపించింది కైరా. సెక్స్ కోసం ఆమె పరితపించే సన్నివేశాలు, సెక్స్ చేస్తున్నప్పుడు ఎలాంటి ఇంట్రెస్ట్ లేకుండా ఆమె

లస్ట్ స్టోరీస్ అంటే చాలా ఇష్టం

ఇచ్చే ఎక్స్ ప్రెషన్స్ అప్పట్లో కుర్రాళ్లను ఎట్రాక్ట్ చేశాయి. ప్రస్తుతం తెలుగులో సంప్రదాయ పాత్రలు చేస్తున్న కైరా, లస్ట్ స్టోరీస్ చేసినందుకు తనకేం బాధలేదని, ఒకింత గర్వంగా ఉందని చెబుతోంది. టీజర్ లో రామ్ చరణ్ చెప్పిన "కొ..ణి..దె..ల.." అనే డైలాగ్ ను సినిమాలో తను కూడా చెప్పానని, మూవీలో తన ఫేవరెట్ డైలాగ్ అదేనంటోంది కైరా. బాలీవుడ్ లో ఒకేసారి 2 సినిమాలకు కమిట్ అవ్వడంతో ఇకపై తెలుగులో కాస్త గ్యాప్ తప్పదని ప్రకటించింది ఈ ముద్దుగుమ్మ.

చైతూ బీఎండబ్ల్యూ బైక్ బ్లో

కొత్తొక వింత పాతొక రోత! అందుకే కొత్త సంవత్సరాన్ని కొత్తగా ప్రారంభించాడు చైతూ. ఎంత దాచాలన్నా అక్కినేని బుల్లోడు స్పోర్ట్స్ పై తనకు ఉన్న ఆసక్తిని దాచలేక పోతున్నాడు. స్పోర్ట్స్ లుక్ లో ఏదైనా లగ్జరీ కార్ లేదా బైక్ మార్కెట్లోకి వస్తే అస్సలు వదిలి పెట్టే అలవాటు లేదు తనకి. కేవలం కార్ లో వెళ్లడమే కాదు.. వీలున్నప్పుడల్లా అతడు సిటీ రోడ్లపై హెల్మెట్ ధరించి బైక్ రైడ్ కి వెళుతుం టాడట. ఇప్ప టికే చైతూ గ్యారేజీలో రకరకాల స్పోర్ట్స్ కార్స్ బైక్లతో నిండిపోయిం దన్న ప్రచారం ఉంది. లేటెస్ట్ గా మార్కెట్లోకి దిగిన కొత్త బీఎం డబ్ల్యూ బైక్ని సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ కొత్త బైక్ తన గ్యారేజీకి ప్రధాన ఆకర్షణ కానుంది.గత కొంత కాలం గా మార్కెట్లో ట్రెండ్ మారింది. యూత్ లో స్పోర్ట్స్ బైక్ లపై క్రేజు అంతకంతకు పెరుగుతోంది. అందుకు తగ్గట్టే కొత్త కొత్త కంపె నీలు ఇండియా మార్కెట్లోకి ట్రెండీ బైక్ లను తెస్తున్నాయి. అందులో భాగంగానే ప్రఖ్యాత బీఎండబ్ల్యూ బైక్‌లు హైదరాబాద్ రోడ్లపైనా దర్శనమివ్వనున్నా యి. తాజాగా చైతూ ఈ ట్రెం డ్‌కి మరింతగా ఆద్యం పోస్తూ బీఎండబ్ల్యూ ఆర్ 9 టీ మోడల్ ని సొంతం చేసుకున్నాడు. ఇకమీదట ఈ బైక్ మీద జూబ్లీహిల్స్ రోడ్స్ లో రయ్ మని దూసుకెళతాడట. ప్రస్తుతం ఈ బైక్ ఫోటోలు యువతరం సామాజిక మాధ్యమాల్లో జోరుగా వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే చైతూ గ్యారేజీలో బీఎండబ్ల్యూ మోడల్ కార్ ఉంది. అది పెళ్లికి ముందు సమంత ఎంతో ప్రేమగా ఇచ్చిన కానుక. లేటెస్ట్ మోడల్ బీఎండబ్ల్యూ 7 సిరీస్ కారు అది. దీని ఖరీదు దాదాపు రూ.కోటిన్నర. టీఎస్ 09 ఏఎక్స్ టీఆర్ 1290 నెంబర్తో ఉన్న ఈ కార్ పైనా చైతూ షికారుకి వెళుతుంటాడు. ఓవైపు కాస్ట్ లీ కార్లు – మరోవైపు లగ్జరీ బైక్ రైడ్.. చైతూ అభిరుచికి యూత్ ఫిదా అయిపోవాల్సిందే.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**